# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 12, ఏప్రిల్ 2023 16 పేజీలు











## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణం

మఠంపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకల్యాణంను

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 34

సహర్

ఉ॥ 04 : 36



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు.. ప్రారంభం

- ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలి
- సీఎంఆర్ ఇవ్వని మిల్లులకు ధాన్యం కేటాయింపులు ఉండవు
- ప్రభుత్వ ఆదేశాలతో కార్యాచరణ సిద్ధం

నడిగూడెం, ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం కష్టించి యాసంగి వరి సాగు చేశారు. నాట్లు వేసినప్పటి నుండి వివిధ సమస్యలను ఎదుర్కొంటూ అధిగమిస్తూ వచ్చారు. పెట్టుబడి అధికమైనప్పటికీ తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకుని ఆశించిన దిగుబడి సాధించారు. ఎకరానికి 30-35 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చింది. మార్కెట్ సౌకర్యం లేక అదునులో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో మధ్య దళారుల చేతుల్లో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గత 15 రోజులుగా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. యాసంగి వరి ధాన్యం చేతికి రాగానే గ్రామాల్లో మధ్య దళారీలు తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండడంతో


2 లో..






# వీధి కుక్కలతో.. హడల్

- ప్రతీ కాలనీల్లో మందలకు మందలు
- చంపడానికి చట్టం ఒప్పుకోదు
- "సుప్రీం" తీర్పు అన్నిచోట్లా వీలుకాదు
- మరి ఈ సమస్యకు పరిష్కారమెలా
- వాటి క్రూరత్వానికి బలికావడమేనా

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : వీధికుక్కల సమస్య తీవ్రమవుతున్నది. ఈ మధ్య అవి అనేకచోట్ల మనుషుల్నే పీక్కుతింటున్నాయి. పసిమొగ్గల శరీరాల్ని చీల్చిఛండాడుతున్నాయి. ఇది ఏ ఒక్కప్రాంతానికో పరిమితమైన సమస్య కాదు. అన్నిచోట్లా ప్రజల సాధారణ జీవనానికి ఈ మందలు ఆటంకంగా మారాయి. బయట కాలు పెడితే చాలు అవేం చేస్తాయో.,ఏ క్షణాన వాటి ఆగ్రహానికి బలికావాలో అనే ఆందోళనే అంతటాను. గ్రామ పంచాయతీలు మొదలు మహాకార్పొరేషన్ల దాకా.,ఇది వరకు స్ట్రీట్‌డాగ్స్ ని నియంత్రించేందుకు రకరకాల విధానాలు అవలంబించేవారు. విషమిచ్చి చంపేయడం.,వ్యానులు తెచ్చి వాటిని పట్టి ఇతర ప్రాంతాలకు తరలించేసి, ప్రజలకు ఊరట కలిగించడం వంటి చర్యలుండేవి. ఐతే జంతు రక్షణ కోసం మన రాజ్యాంగమే బాసటగా నిలవడం.,అనేక ఏనిమల్ ప్రొటెక్షన్ సొసైటీలు ఈ చట్టాల అమలుకోసం గట్టిగా నిలబడటం వంటి కారణాల నేపథ్యంలో, వీధి కుక్కల నిర్మూలన ఇప్పుడు యావత్‌సమాజానికి పెను ప్రమాదమై కూర్చుంది.


2లో...





2 లో..


## ఆరోగ్య మహిళా కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా పనిచేయాలి

కలెక్టర్ పమేలా సత్పతి

బీబీనగర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

బీబీనగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్య మహిళా కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. పరీక్షల వివరాలను పరిశీలించారు. మంగళవారం 84 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించుకున్నారు. మొత్తం గత ఆరు వారాల నుంచి 427 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించుకున్నారని వైద్యాధికారి యాదగిరి కలెక్టర్‌కు తెలిపారు.




2లో...


## ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కొనుగోలు కేంద్రాలు

జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

యాసంగి 2022, 23లో పండించిన వరి ధాన్యం కొనుగోలుకు జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సోమవారం నుండి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం జిల్లాలో నల్లగొండ నియోజకవర్గంలో నల్లగొండ పట్టణం ఆర్జాలబావిలో నల్లగొండ మండల చందనపల్లి, చిన్నసూరారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు రెండు, మూడు రోజుల్లో ధాన్యం రాకను బట్టి అన్ని నియోజకవర్గాల్లో స్థానిక శాసన


వివరాలు 2 లో..


## సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు

ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

రైతులు నష్టపోతున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు, మార్కెట్‌కు తరలిస్తేనే గిట్టుబాటు ధర వస్తుంది. లేని పక్షంలో నష్టపోక తప్పదు. రైతులు, పలు రాజకీయ పక్షాలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విజ్ఞప్తులు, ఆందోళనల ఫలితంగా ప్రభుత్వం ఎట్టకేలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ముందుకు వచ్చింది. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు మంగళవారం పలు చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ యాసంగిలో ఆశించిన స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చింది. అదునులో రైతులు వరి సాగు చేయగా ధాన్యం దిగుబడి పెరిగింది. ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఆవశ్యమైంది. సీఎం కెసిఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గంగుల కమలాకర్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిలు హైద్రాబాద్‌లో సోమవారం అదనపు కలెక్టర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి ఆదేశించడంతో పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పరిధిలో కూడా ఐకెపి కేంద్రాలు ప్రారంభించి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఒక దశలో ఐకెపి కేంద్రాలు ప్రారంభిస్తారా లేదా అనే సందేహం రైతుల నుండి వ్యక్తమైంది. తుదకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతులకు ఎంతో ప్రయోజనాన్ని కల్పిస్తుంది. రానున న్ రెండు, మూడు రోజుల్లో అధికారులు నిర్ణయించిన గ్రామాలన్నింటిలో ఐకెపి కేంద్రాలు ప్రారంభించి రైతుల ఇబ్బందులు తీర్చనున్నారు. ఇదిలా ఉండగా గత సీజన్‌లో రైస్ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని సీఎంఆర్ కింద పౌరసరఫరాల శాఖకు అప్పగించని మిల్లర్లకు యాసంగి ధాన్యం కేటాయించవద్దని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎంఆర్ కోసం సంవత్సరన్నర కాలం గడువు ఇచ్చినా ధాన్యాన్ని మర పట్టించి ఇవ్వకుండా జాప్యం చేస్తున్న రైస్ మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టాలని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. యాసంగి ధాన్యం సేకరణ, సీఎంఆర్ కేటాయింపు తదితర విషయాలను మంత్రులు నిర్వహించిన సమావేశంలో చర్చించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలుకు ఆయా జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ యాసంగిలో ధాన్యం మంచి దిగుబడి రావడంతో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుని కొనుగోళ్లు ప్రారంభించింది. ఈ యాసంగిలో రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల వరకు ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత ్వం నిర్ణయించి ప్రారంభానికి చర్యలు చేపట్టింది. కేంద్రాల ప్రారంభం ఊపందుకుంది. ధాన్యం నిలువలకు గోడౌన్‌లను కూడా సిద్ధం చేస్తున్నారు. అంతే కాకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా అవగాహన కల్పించాలని అధికారులు సూచిస్తు న్నారు. ఈ యాసంగి సీజన్ సీఎంఆర్ అప్పగించేందుకు తుది గడువు ఈ నెల 30గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈలోపే మిల్లర్ల నుండి సీఎంఆర్‌ను పూర్థి స్థాయిలో సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్‌ను అప్పగించిన తరువాతే యాసంగి ధాన్యం తీసుకోవాలని రైస్ మిల్లర్లకు సూచించారు. అంతే కాకుండా సరిహద్దుల్లో చెక్‌పోస్టులను కూడా ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా సూర్యాపేట జిల్లాలో ఈ యాసంగిలో 1,90,253 హెక్టార్లలో వరి సాగు చేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు. మొత్తంగా 276 కొనుగోలు కేంద్రాలను జిల్లాలోని 23 మండలాల్లో ఏర్పాటు చేసి యాసంగి ధాన్యం సేకరణకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. అందులో భాగంగానే ప్రభుత్వ ఆదేశాలతో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు.

# ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కొనుగోలు కేంద్రాలు

(మొదటి పేజీ తరువాయి..)

సభ్యులను సంప్రదించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. 2022 23 యాసంగిలో జిల్లాలో 5,56,802 ఎకరాల్లో 13,72,970 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అంచనా వేయగా రైస్ మిల్లర్లు వ్యాపారులు కొనుగోలు స్థానిక అవసరాలు పోగా 8లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య కొనుగోలు కేంద్రాలకు వస్తుందని లక్ష్యంగా భావించి, అందుకనుగుణంగా జిల్లాలో 278 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ధాన్యం రాకను బట్టి అవసరమైతే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రెండో పంట యాసంగి సీజన్‌లో ఉత్పత్తి అయిన ధాన్యంను తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. 2014 15 సంవత్స రంలో వానాకాలం, యాసంగి సీజన్‌లలో 4 లక్షల 80వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసి రైతులకు 286 కోట్ల 53లక్షలు చెల్లించినట్లు 2020 21 సంవత్సర కాలంలో, యాసంగి సీజన్‌లో రైతుల నుండి 10లక్షల 92వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేసి 2061 కోట్ల 68లక్షలు రూపాయలు చెల్లించినట్లు ధాన్యం ఉత్పత్తి 2014 15 నుండి 2020 21 వరకు 10రెట్లు పెరిగిందని, తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్, జలాశయాల ద్వారా సాగు నీరు అందించడం కారణంగా ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. ధాన్యం కస్టమ్ మిల్లింగ్ చేసి ప్రతి సీజన్‌లో మిల్లర్‌లు ఎఫ్‌సిఐకి నూరుశాతం డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో యాసంగి 2022 23 సీజన్‌లో ఐకేపి ద్వారా 138 పిఏసిఎస్ ద్వారా 140 మొత్తం 278 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని తెలపారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్‌లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, తేమకొలిచే యంత్రాలు, ప్యాడీక్లీనర్‌లు, గన్నిబ్యాగ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది లేకుండా త్రాగునీరు ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, ఎండ తీవ్రత లేకుండా షామియానాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లను పర్యవేక్షించేందుకు కొన్ని కేంద్రాలు సమూహంగా ఐకేపి కేంద్రాలకు ఏపియంలు, పిఏసిఎస్ కేంద్రాలకు సమకార అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లను ఇంచార్జీలుగా నియమించినట్లు తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తేమశాతం, నాణ్యత ప్రమాణాలు పరీక్షించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించినట్లు తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో అన్ని రైస్‌మిల్లులను కూడా బాగస్వాములు చేసినట్లు, జిల్లాలో గతంలో పాల్గొనని 14 మిల్లులు కూడా కొనుగోళ్ళలో పాల్గొనేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లాలో 123 మిల్లులు కొనుగోలు ప్రక్రియలో పాల్గొంటున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యత ప్రమాణాలు, నిర్ణీత తేమ శాతం 17 శాతం మించకుండా ధాన్యం ఆరబోసి తూర్పార పట్టి కేంద్రాలను తీసుకురావాలని అన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యే వరకు ధాన్యం కొనుగోలులో పాల్గొనే శాఖల అధికారులు, సిబ్బంది నిమగ్నం అవుతారని అన్నారు. ప్రతి రోజు కలెక్టర్, అధనపు కలెక్టర్‌లు సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేస్తూ కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోమంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి మంగళవారం వంద మందికి పైగా మహిళలు ఆరోగ్య కేంద్రానికి వచ్చేలా చూడాలని, అందుకోసం క్షేత్ర స్థాయిలో సూపర్‌వైజర్లు, ఆశా, ఎఎన్ఎం ఆరోగ్య సిబ్బంది పాటుపడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డా॥ఇందిరా, డా॥వేణుమాధవి, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు

ఆలేరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



సంక్షేమం అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ప్రతి ఇంటికి చేరుతున్నాయి అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేటలో దొంతుల లక్ష్మణ్ ఇంటి నుండి స్మశాన వాటిక వరకు టీయుఎఫ్ ఐడిసి 96 లక్షల రూపాయలు నిధులతో స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణం శంకుస్థాపన చేసి ప్రారంభోత్స వం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సి ంహులు, పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్, ఆర్ఎస్ఎస్ అద్యక్షులు కుళ్ల వెంకటేష్, జంపాల దశరథ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ల మల్లేష్, వార్డు అద్యక్షులు వస్పరి బాలయ్య, యూత్ అద్యక్షులు పల్లె మల్లేష్, దొంతుల ఎల్లేష్, రాయపురం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# హడలెత్తిస్తున్న కుక్కలు

(మొదటి పేజీ తరువాయి..)

తెల్లవార్లూ వాటి అరుపులు, చిన్నపిల్లలు బయట తిరిగే పరిస్థితి లేకపోగా., ఆవరణ గేట్లు పొరపాటున తీసి ఉంటే నేరుగా ఇంట్లోకే ప్రవేశించి, దౌర్జన్యాలకు పాల్పడటం పరిపాటయింది. వాటి పునరుత్పత్తి విపరీతంగా పెరిగి.,కాలనీల్లో అనేక సమస్యలకు కారణమవుతున్నది. "రాబీస్" వ్యాధి రాకుండా వాటికి టీకాలు వేయించే పరిస్థితి లేదు. అందుకని ప్రజలు మరింత భయంగా కాలం గడుపుతున్నారు. చంపడానికి చట్టాలు అంగీకరించవు. ఇంతరత్రా అనేక నిర్మూలనా మార్గాలున్నా.,పంచాయతీలో మున్సిపాలిటీలో ఆ బాధ్యత చేపట్టాలి. అందుకు వారివద్ద చాలినంత నిధులుండాలి. ఉన్నా పాలకమండళ్ళకు చిత్తశుద్ధి కూడా అనివార్యం. కొన్నిచోట్ల ఇలాంటి చర్యలు చేపడతారు మరికొన్నిచోట్ల పట్టించుకోరు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో మరి ఈ సమస్యకు పరిష్కారమేమిటో చర్చిద్దాం.

### చంపడానికి చట్టం ఒప్పుకోదు :

ప్రివెన్షన్ ఆఫ్ క్రుయాలిటీ టు ఏనిమల్స్ ఏక్ట్ (పిసిఎ-సెక్షన్ 11(1)-1960 (అండర్ సెక్షన్-30) కింద ఈ వీధి కుక్కల సంరక్షణ



అనివార్యమవుతున్నది. వాటిని చంపకూడదు సరికదా., గాయపరచి అంగవైకల్యానికి కారకులం కాకూడదు. సంతానాబివృద్ధిని కూడా అడ్డుకోరాదు. బర్త్‌కంట్రోల్ ఆపరేషన్లు సయింతం నిషిద్ధం. ఇంకోటేమంటే అవి జన్మించిన చోట్లనుంచి ఇతర ప్రాంతాలకు కూడా తరలించకూడదన్నారు అందులో. నాల్గు మాసాల వయసున్న కుక్కలకు క్రిమిరహిత చికిత్స (స్టెరిలైజ్) చేసి తిరిగి వాటి స్వస్థలాలకు చేర్చాలి. వాటిని ఏరూపంలో హింసించినా.,బానిసలుగా వాడుకున్నా.,చంపినా 1860 ఇండియన్ పీనల్‌కోడ్ లోని సెక్షన్లు 428, 429,ఆర్టికల్ 51ఎ కింద జైలుశిక్ష విధిస్తారు. కాబట్టి ఎవ్వరూ ఏం చేయడానికి వీల్లేదు.

### సుప్రీంకోర్టు చూపిన మార్గం :

స్వాతిసుధీర్‌చంద్రఛటర్జీ వర్సెస్ మరో 69మంది ప్రతివాదుల మధ్య స్పెషల్‌లీవ్ పిటిషన్ (సివిల్) డైరీ నెంబర్స్ 35287/2022., ఎస్ఎల్‌పి (సి) 35322/2022.,20845/2022 ల ద్వారా దేశ అత్యున్నత న్యాయస్థానం ఒక పరిష్కారం చూపింది. తర్జన భర్జనలు.,పూర్వపు ముంబై హైకోర్టు (నాగపూర్) తీర్పులపై వాదోపవాదాల అనంతరం గౌరవ జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ జెకె.మహేశ్వరిలతో కూడిన ద్విసభ ్య ధర్మాసనం వీధికుక్కల సమస్యకు ఒక మార్గాన్ని చూపింది. ఎవరైతే జంతు ప్రేమికులుంటారో.,వారు వీటిని దత్తత తీసుకుని, వాటి ఆహారం, ఆరోగ్యం, మెరుగైన నివాసం వంటి సదుపాయాలు అందించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఇందుకయ్యే ఖర్చుల విషయంలో ఆయా మున్సిపాలిటీలు-గ్రామ పంచాయతీలు ముందుకు వచ్చి, జంతుసంరక్షణ బాధ్యతలు చేపట్టేందుకు అంగీకరించే వ్యక్తులు లేదా సంస్థలను గుర్తించి వాటితో సమన్వయం చేసుకుంటూ.,సాధారణ జనజీవనానికి ఆటంకం కలుగకుండా చూడాలని చెప్పారు. వాటి ఆహార విషయంలోకూడా ఔత్సాహిక సంస్థలు, వ్యక్తు ల తో స్థానిక సంస్థల అధికారులు సంయుక్తంగా ఒక కార్యాచరణ రూపొందించుకుని, వీధికుక్కల క్రూరత్వం, అరుపులతో ఏర్పడే సౌండ్‌పొల్యూషన్స్, నుంచి ప్రజలను కాపాడాలని తీర్పులో స్పష్టం చేశారు. ఐతే దేశంలోని ప్రతీ ప్రాంతంలోనూ ఇలా జంతు ప్రేమికులూ.,స్థానిక సంస్థల అధికారులూ కలిసి మెలిసి కాట్లకుక్కల సమస్యకు ఈ తీర్పులో చెప్పినట్లుగా పరిష్కారం చూపగలరా అంటే, సాధ్యం కాదుకదా. మరి మనకు మరో దారేది ? ఏదో ఒకటి చేసి మాత్రం ప్రతీచోటా ఆయా మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, కుక్కల బారినుంచి ప్రజలను కాపాడటం అత్యవసరం.

# రెండో విడత గొర్ల పంపిణీకి అర్హులు దరఖాస్తు చేసుకోవాలి



**తుంగతుర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6100 కోట్లతో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని మండలంలో అర్హులైన యాదవ సోదరులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రెండో విడత గొర్ల పంపిణీ సన్నాహక సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ మండలానికి ఒక వెయ్యి 90 గొర్రెల పంపిణీ యూనిట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఒక్కో యూనిట్‌కు రైతులు 43,750 రూపాయల డిడి చెల్లించాల్సి ఉంటుందన్నారు. సంబంధిత లబ్దిదారులు తమకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ఆదార్ కార్డు బ్యాంక్ ఖాతా వివరాలు సంబందిత శాఖ అధికారులకు సకాలంలో సమర్పించాలన్నారు. ఎవరైనా లబ్దిదారులు చనిపోయి ఉన్నట్లయితే వారి కుటుంబీలకులు సంబందిత ఎమ్మార్వో ద్వారా కుటుంబ సభ్యుల వివరాల జాబితాతో పాటు మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు. ఒక్కో యూనిట్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష 75 వేల రూపాయల విలువ చేసే 20 గొర్రెలను ఒక గొర్రె పోటేలును పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ నెల చివరి వారంలో స్థానిక శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సహకారంతో యాదవులందరికి ఈ గొర్రెల పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బీమ్ సింగ్‌నాయక్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్టపల్లి శ్రీశైలంయాదవ్, వెలుగుపల్లి వెంపటి, గ్రామాల పశువైద్య శాఖ అధికారులు మమత, నరేష్, మండలంలోని వివిద గ్రామాల యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం

**గుజ్జ దీపిక**

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడమే లక్ష్యంగా పని చేస్తుందని సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగందర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సందర్శించారు. ప్రత్యేక పరీక్షలు నిర్వహించుకొని ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని కాన్పుల గది, ఓపీ రికార్డును, ఇన్ పేషెంట్ వార్డు వసతులను పరిశీలించారు. ఆరోగ్య పరీక్షలు చేయించుకునేందుకు వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ సభ్యులంతా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మహిళలు ప్రతి ఒక్కరు ఆరోగ్య మహిళను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మామిడి అనిత, జెడ్పీ సీఈఓ సురేష్, డిఐఓ వెంకటరమణ, తహశీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఇంచార్జి ఎంపీఓ చెరుకుపల్లి జానయ్య, డాక్టర్ స్రవంతి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి



యుగందర్, జిల్లా నాయకులు తూముల ఇంద్రసేనారావు, మండల నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాస్, షేక్ సుభాన్, వీరబోయిన రవియాదవ్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి

**ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్**

**తుంగతుర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**



మహాత్మ జ్యోతిరావు పూలే అందించిన స్పూర్తితో ఆయన ఆశయ సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేస్‌గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన క్రాంతి కారుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు తాటికొండ సీతయ్య, మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు గోపగాని శ్రీనివాస్, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల ఉపాధ్యక్షులు బత్తుల జలందర్, చెరుకు పరమేస్, కటకం సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తంగేళ్ల గ్రామంలో ఇందన వనరుల శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో వెలుగును ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు తోనే అందత్వం దూరమౌతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీడీసీ జూకంటి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ బదే ఈశ్వరమ్మ, ధర్మయ్య, ఉపసర్పంచ్ దేశాగాని శ్రీనివాస్‌గౌడ్, గ్రామశాఖ అద్యక్షులు నరేష్‌గౌడ్, మాజీ అద్యక్షులు దేశాగాని నర్స య్యగౌడ్, పొడిసెట్టి భరత్, గ్రామశాఖ యూత్ అద్యక్షులు కానుగూరి నాగరాజు, ఖాషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధను కృషి చేయాలి

**అర్వపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృసి చేయాలని ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీనర్స య్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేష్, ఎంపీఓ ఉపేందర్, ఏపీఓ, ఎంఈఓ, ఏపీఎం, ఈసీ, సీఓ, ఆయా గ్రామాల ఎంపిటీసీలు, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 2వ విడత గొర్రెల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి

**మద్దిరాల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**



కులవృత్తుల తోనే ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని జిల్లా రైతు బంధు అద్యక్షులు ఎస్ఏ రజాక్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గొల్ల కుర్మల అవాగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనకు సైనికుడై, సబ్బండ కుల వర్గాల అభివృద్ధి ప్రధాత అయిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన విధానాన్ని ప్రపంచ దేశాలు కొనియాడుచున్నాయని అన్నారు. అలాంటి ఆలోచనలో బాగంగా యాదవ జాతి అభివృద్ధి పథకం అన్నారు. ఇట్టి పథకాన్ని దిగ్విజయం చేయుటకు అధికారులు, స్థానిక నాయకులు, యాదవ సొసైటి అధ్యక్షులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ సరోజ, వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల పోరం అద్యక్షులు కుందూరు విష్ణువర్దన్‌రెడ్డి, యంపీఓ రాజేష్, వెటర్నరీ డాక్టర్ ఆశీఫా, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు గుండాల లింగయ్యయాదవ్, వివిధ గ్రామాల యాదవ సంఘం అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాయితీతో రైతులు ఆయిల్‌పామ్ పంటను సాగుచేయాలి

**అర్వపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించే రాయితీలను ఉపయోగించుకొని ఆయిల్‌పామ్ పంటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాదించాలని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటి వసతి కలిగిన రైతులు ఆయిల్‌పామ్ పంటలను సాగు చేయాలన్నారు. పంటలకు ప్రభుత్వం డ్రిప్పు, మొక్కలును రాయితీ ద్వారా ఇస్తుందని వాటికి తోడు యాజమాన్య పద్దతి కింద ఎకరానికి 4200 రూపాయల చొప్పున నాలుగు సంవత్స రాలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ రాయతులను వినియోగించుకొని ఆయిల్ పంట సాగు చేయాలని కోరారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే

**జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్**

**అర్వపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ అన్నారు. మంగళవారం అర్వపల్లి చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షులు కడారి నరేష్, నాయకులు మామిడాల రాజలింగం, దావుల లింగయ్య, పెద్దయ్య, జిల్లా కిరణ్, పులిచర్ల ప్రభు, కృష్ణమూర్తి, వట్టే జానయ్య, అంకిరెడ్డి శ్రీనివాస్, ఆవుల నాగరాజు, సంద పృధ్వీరాజు, కుంబం వెంకన్న, యోగి, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి:

### ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి

*తిప్పర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*



మహాత్మాజ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావులు, ఎంపిడిఓ మహేందర్‌రెడ్డిలు అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జ్యోతిరావుపూలే 197 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని అన్నారు. కుల లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు అన్ని వర్గాలకు విద్య అందించాలని విద్య ద్వారానే బలహీన వర్గాలకు సామాజికంగా ఆర్థికంగా లబ్దిచెందుతుందని పూలే బావించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంటెండ్ దయాకర్‌రెడ్డి, పాష ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునగాల సీఐగా వీరరాఘవులు

*మునగాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త*



మునగాల సీఐగా వీరరాఘవులు మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో భాద్యతలు చేపట్టారు. సీఐగా భాద్యతలు స్వీకరించిన వీరరాఘవులుకు మండల బిఆర్ఎస్ నాయకులు తొగరు రమేష్, కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాస్, తొగరు సీతారాములు., సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, గన్నా నర్సింహారావు, కొంపల్లి వీరబాబు, దొంగరి శ్రీనివాస్‌లు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మునగాల సీఐగా విధులు నిర్వహించి కోదాడ పట్టణ సీఐగా బదిలీపై వెళ్తున్న సీఐ ఆంజనేయులుకు శాలువా కప్పి పూలబొకే అందించి సత్కరించారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి

*మఠంపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త*



మండలవ్యాప్తంగా మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ముడావత్ పార్వతి అధ్యక్షతన మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరంఆయన సేవలను కొనియాడారు. సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావుపూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమాలలో ఎంపిడివో జానకిరాముల, ఎంపివో ఆంజనేయులు, పశువైద్యాధికారి శంకర్, వివిధ గ్రామాల సర్పచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, సిపిఎంజిల్లా కమిటి సభ్యుడు భూక్యాపాండునాయక్, మండల కార ్యదర్శి మాళోతు బాలునాయక్, జగన్‌మోహన్‌రెడ్డి, సయ ్యద్‌రన్‌మియా, సైదులు, కంటు కోటయ ్య, వినోద్,లింగయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాజ్యోతిబా పూలే మార్గం అనుసరణీయం - అచార్య గోపాల్ రెడ్డి

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 11 ప్రభాతవార్త*

సామాజిక కార్యకర్తగా , సంఘ సంస్కర్తగా వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా పోరాటానికి బాటలు వేసిన క్రాంతి కారుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని ఎంజియు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా వమాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.నిమ్న వర్గాల మరియు మహిళా విద్యకు ఆద్యుడు పూలే అని కొనియాడారు.సామాజిక మార్పులు తన ఇంటి నుండే మొదలు పెట్టి తన భార్యను విద్యావంతురాలిగా తీర్చిదిద్ది మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా నిలిపిన ఘనుడు అని కొనియాడారు.విద్యార్థులు పూలే రచనలను అధ్యయనం చేసి వారి బాటలో నడవాలని ఆకాంక్షించారు.నేటి



సమాజానికి పూలే మార్గం అనుసరణీయమని ఆయన అన్నారు. ఎంజియు ఎన్ఎస్ఎస్ మరయిఉ బిసి సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్యులు డా॥మద్దిలేటి, అల్వాల రవి, డా॥ఆకుల రవి, డా॥మిర్యాల రమేశ్, డా॥ప్రేమ్ సాగర్, పిఓలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజానికి దారి చూపిన సంఘ సంస్కర్త పూలే

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 11 ప్రభాతవార్త*

సమాజానికి దారి చూపిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మాజ్యోతిరావు పూలే చూపిన మార్గాన్ని ముందు తరాల కోసం ఆయన చైతన్యాన్ని భవిష్యత్ తరాల కోసం అందజేయాలని మండల ప్రజా ప్రతినిధులు అన్నారు.మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.కార్యక్రమంలో ఎంపిటిసి లు చిరుమర్తి యాదయ్య, పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్ పావని, సర్పంచ్‌లు దుబ్బ మధు, ఉపసర్పంచ్ , సిపిఎం జిల్లా నాయకులు చింతపల్లి



బయ్యన్న, మిర్యాల రాములు, ఎమ్మార్పీఎస్ బొడ యల్లయ్య, చిరుమిర్త సైదులు, చింత లక్ష్మణ్, టిఆర్ఎస్ బిసి సెల్ బోయపల్లి శ్రీను, బొబ్బలి మల్లేష్, రాధారపు భిక్షపతి, మేడబోయిన శ్రీనివాస్, ప్రజ్ఞాపురం రామకృష్ణ, బానాల భాస్కర్‌రెడ్డి, పసునూరి శ్రీపివాస్, యువజన నాయకులు పుల్లెంల వెంకన్న, నడింపల్లి మహేశ్, నరేశ్, జింకల కార్తీక్, బాజ హేమంత్, వంటల రమేశ్, పొడపంగి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూలేకు ఘన నివాళులు

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 11 ప్రభాతవార్త*



మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండల పరిషత్ అభి వృద్ధికి కార్యాలయంలో ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యఓఉడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అరి ్పంచి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకుని కొనియాడి జోహార్లు అర్పాంచారు. కార్యక్రమంలో ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, చిరుమిరర్త యాదయ్య, సర్పంచ్‌లు దూదిమెట్ల స్రవంతి వెంక టేశ్వర్లు, దుబ్బ మధు,బిఆర్ఎస్ నాయకులు బద్దం రాంరెడ్డి, ఎంపిడిఓ యాదగిరి గౌడ్, ఏపిఓ యాదయ్య, ఈసి రాబాబు, సూపరింటెండెంట్ ప్రదీప్ కుమార్,నర్సి రెడ్డి, నరసింహా, మల్లేష్, వెంకన్న పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త*



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయసా ్వమి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాబిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు గుండా శ్రీనివాసరావు, జ్యోతి, మిర్యాల అచ్చుయ్య, లక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

## జయమ్మ మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 11 ప్రభాతవార్త*

చౌడంపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన పిన్నపురెడ్డి జయమ్మ మృతి పట్ల సంతాపం తెలుపుతూ మంగళవారం నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బతుక్ల ఉషయ్య ఆమె మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ఆయన వెంట ఉపసర్పంచ్ దామెర ఉదయ్ కుమార్, వార్డు సభ్యులు దామర అశ్విని, గోపాల్, గంట సత్యవతి వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు బసిరెడ్డి రాంరెడ్డి, దామెర వేణు, బొల్లు గోపాల్ రెడ్డి, దేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మర్రి ప్రభాకర్ రెడ్డి, నర్ర సందీప్ రెడ్డి, ఆలూరి రవీందర్ రెడ్డి, మునుగోటి గోపాల్ మరియు గ్రామ ప్రజలు ఉన్నారు.



## ఘనంగా పూలే జయంతి ఉత్సవాలు

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 11 ప్రభాతవార్త*

బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి , సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే గారి సేవలు చిరస్మరణీయుడు అని మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం నార్కట్పల్లి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో సట్టు సత్తయ్య, వేముల నర్సింహ్మా, బింగి కొండయ్య, సిద్దగోని స్వామి గౌడ్, గడ్డం పశుపతి, జెనిగె కనకయ్య, మట్టిపల్లి శ్రీను, ప్రైవేటు స్కూల్ యాజమాన్యం ముద్దం నర్సింహ్మా, పుచ్చకాయల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ నాయకత్వంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

గత ఏడు దశాబ్దాలుగా మనల్ని పాలించిన పాలకులు అభివృద్ధి చేయడంలో విఫల మయ్యారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో వేగంగా పరుగులు పెడుతుందని ఎమ్మెల్సీ, రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీగార్డెన్స్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ టూటౌన్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. 2018 ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో ఉన్న లావు, ఎత్తు ఎండి అహంకారం, పైసల మస్తీ ఉన్న వారు తామే గెలుస్తామని గప్పాలు కొట్టారని, సీఎం కెసిఆర్ నియోజకవర్గాన్ని తానే స్వయంగా అభివృద్ధి చేస్తానని చెప్పడంతో ప్రజలు విశ్వసించి టిఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డిని అత్యధిక



మెజార్టీతో గెలిపించారన్నారు. తదనంతరం నల్లగొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. సీఎం కెసిఆర్ రైతులకు ఉచిత విద్యుత్, ఎరువులు, నీళ్ల ఇవ్వడంతో దేశంలోనే తెలంగాణ ధాన్యం ఉత్పత్తిలో నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. ప్రస్తుత సీజన్‌లో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా 56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారని, ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. సీఎం కెసిఆర్ ఆదేశంతో జిల్లా కేంద్రంలో ఒక్క రోజులోనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులకు అందు బాటులోకి తేవడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి అండగా నిలిచి కెసిఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, చీర పంకజ్‌యాదవ్, మాలె శరణ్యారెడ్డి, వెంకటేశ్వర్లు, కటికం సత్తయ్యగౌడ్, గోలి అమరేందర్‌రెడ్డి, బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, యామా దయాకర్, గోగుల శ్రీను, జిల్లా శంకర్, పూజిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూలే జయంతి వేడుకలు

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపు మాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త, స్ఫూర్తిప్రధాత మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో పూలే 197వ జయంతి కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని ఆయన అన్నారు. మహిళలు



చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రిభాయి పూలేను విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణవాది అన్నారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు తగిన గౌరవం దక్కాలంటే విద్య ఒక్కటే మార్గమన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాల్లో ప్రజలను ఎక్కువ సంఖ్యలో భాగ స్వాములను చేయాలని వివిధ సంఘాల ప్రతినిధులు, నాయకులను వారు కోరారు. జిల్లాలోని అన్ని మండల, డివిజన్ కేంద్రాల్లో కూడా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలా ల ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జడ్పీటీసి వంగూరి లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్.రిటైర్డ్ ఐఎఎస్ చొల్లేటి ప్రభాకర్, బిసి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పూలే స్ఫూర్తితో సామాజిక పోరాటాలు నిర్వహిస్తాం

కనగల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త





సామాజిక తత్వవేత్త, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావ్‌పూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాటాలు నిర్వహిస్తామని సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి పేర్కొన్నారు. మంగళవారం సిఐటియు మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బజారు హమాలీ అడ్డా వద్ద పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. విద య్యతోనే పేదల బతుకుల్లో వెలుగులు నిండుతాయని స్వంతంగా పాఠశాలలు ప్రారంభించి చదువులు చెప్పించిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. వారి స్ఫూర్తితో నేటి పాలకులు అవలంభిస్తున్న ప్రజా, కారి ్మక, రైతు వ్యతిరేక విధానాలపై సామాజిక న్యాయ సాధన కోసం ప్రజా పోరాటాలు నిర్వమిస్తామని ప్రతిజ్ఞ పూనారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పిన్నపురెడ్డి శేఖర్‌రెడ్డి, పాశం మల్లిఖార్జున్, మునగాల ఈదయ్య, రామలింగయ్య, నిరంజన్, శంకర్, లింగస్వామి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐటియు ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

మర్రిగూడ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

సామాజిక ఉద్యమకారుడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మహాత్మ జ్యోతిరావ్‌పూలే 196వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మహాత్మ జ్యోతిరావ్‌పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సత్యశోధక్ సమాజాన్ని సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలకు, మహిళాభ్యున్నతి కోసం చేసిన కృషికి ఆయనకు మహాత్మ అనే బిరుదును ఇచ్చారన్నారు. పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకుంటూ మనువాదాన్ని మట్టుబెడదామన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులను ఇబ్బందులకు గురి చేసు ్తందన్నారు. ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యపోరాటాలకు సిద్దం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు కొట్టం యాదయ్య, మైల సత్తయ్య, ఊరిపక్క వెంకటయ్య, పెరుమాండ్ల మంజుల, ఒ ంపు ముత్తమ్మ, ఐతపాక పద్మ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

నిడమనూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



సంఘ సంస్కర్త, విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు, మహిళోద్ధరణకు, కుల వ్యవస్థ నిర్మూలనకు నిరంతరం పోరాడిన ఆదర్శ మూర్తి మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి బొల్లం జయమ్మ, జడ్పీటీసి రామేశ్వరి, పలువురు ప్రజాప్రతినిధులు, అధి కారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఆయన ఆశయాలు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, సూపరింటెండెంట్ భోనగిరి రమేష్, బొల ్లం రవి, వెంకట్రాములు, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి లకుమాల మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, నరేష్, భాస్కర్, సైదులు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు


నిడమనూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. ముకుందాపురం ఉన్నత పాఠశాలలో 81 మంది విద్యార్థులకు 81 మంది, నిడమనూరు ఉన్నత పాఠశాలలో 188 మంది విద్యార్థులకు గాను 187 మంది, మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 180 మంది విద్యార్థులకు 179 మంది విద్యార్థులు మంగళవారం పరీక్షకు హాజరయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం రమావత్ రామచంద్రయ్య, తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శేఖర్‌లు పరిశీలించినట్లు ఎంఈవో బాలు తెలిపారు.

# మండల పరిషత్ కార్యాలయంలో పూలే జయంతి

మర్రిగూడ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



సంఘ సంస్కర్త, విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు, మహిళోద్ధరణకు, కుల వ్యవస్థ నిర్మూలనకు నిరంతరం పోరాడిన ఆదర్శ మూర్తి మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వరరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యాకోబు, పార్వతి, రజిత, గౌరమియా, ప్రభాకర్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూలే జయంతి వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు గణం నర్సింమా అధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో వీరమల్ల కార్తీక్, గొల్లెపల్లి లక్ష్మణ్, సిలివేరు అంజయ్య, ఏపూరి సతీష్, రాచకొండ రమేష్, ఎర్రోళ్ల వెంకటేశం, బద్దుల కృష్ణకుమార్, రవి, వెంకటాచారి, తెలంగాణ భిక్షం, ఏర్పుల అంజమ్మ, సిలివేరు శంకర్, పాలకూర సతీష్, రవి తదితరులున్నారు.

## ప్రజలే మహాత్మ అని కీర్తించిన ఘనత జ్యోతిరావ్‌పూలేది

కోదాడ టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

తెలంగాణ మహిళా సమైక్య కోదాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 197వ జయంతిని ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి తెలంగాణ మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన పూలమాల వేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి నాంది పలికిన సామాజిక ఉద్యమకారుడు జ్యోతిరావు పూలే అని, అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించి ఆయన చేసే సేవలకు గుర్తుగా ప్రజలే ఆయనను మహాత్మ అని కీర్తించారన్నారు. భారతదేశంలో కులాల మూలాలను వివరించిన గొప్పతనం, తాత్వికవేత్త అని, స్త్రీల యొక్క అభ్యున్నతి కోసం వారిని అభివృద్ధి చేయడానికి మొదటగా తన భార్యను టీచర్‌గా పరిచయం చేసి స్త్రీల జీవితాలను చీకటి నుండి వెలుగులోకి తీసుకువచ్చి నవభారత నిర్మాణానికి నాంది పలికిన జ్యోతిరావు పూలే వంటి నాయకుడిని స్మరించుకోవడం, వారి అడుగు జాడల్లో నడిచి ఈ దేశ అభివృద్ధికి మహిళలంతా పాటుపడాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉపతల కోటమ్మ, దేవరం మల్లీశ్వరి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, రెమిడాల రాజు, అంజమ్మ, అలివేలు, జయసుధ, కళ, రమణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

కోదాడ టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలు పట్టణంలో ప్రశాంతంగా జరుగుతున్నట్లు కోదాడ డివిజనల్ విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ పేర్కొన్నారు. పట్టణంలోని 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం జరిగిన సాంఘికశాస్త్రం పరీక్షకు గాను 2194 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2187 మంది హాజరు కాగా ఏడు గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. సిసి రెడ్డి విద్యా నిలయం పరీక్షా కేంద్రంలో ఒకరు, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పరీక్షా కేంద్రం లో ఒకరు, కట్టా శ్రీ సాయి భవాని మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో ఒకరు, తేజ టాలెంట్ స్కూల్ పరీక్షా కేంద్రంలో ముగ్గురు, ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ పరీక్షా కేంద్రంలో ఒక విద్యార్థి పరీక్షలకు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. ఎటువంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

కోదాడ రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



కోదాడ పట్టణంలో ఈ నెల 16న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్ అన్నారు. మంగళవారం పట్టణం లోని 31వ వార్డులో బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు యాదా సుధాకర్ ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి ఆత్మీయ సమ్మేళనానికి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. బిఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రభుత్వం చేసే మంచి పనులను గడప గడపకు విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, ప్రసాద్‌రెడ్డి, యాదా సుధాకర్, గోవిందరావు, మమత, పద్మా రామారావు, చలిగంటి వెంకట్, కృష్ణవేణి, పోలిశెట్టి బ్రహ్మం, ఆగిరు మధు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

అర్వపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో ఎస్ఆర్ వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందం రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం వాటర్ ప్లాంట్ నిర్వాహకులు కుంటి గొర్ల నాగరాజుని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాదరి వెంకటమ్మ వెంకటయ్య, ఎంపీటీసీ బిక్కు నాయక్, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కుక్కడపు సైదులు, రాచకొండ వీరభద్రం, వార్డు సభ్యులు సురారపు ఉపేంద్ర శ్రీను, కొదురుపాక ఉదయ్, బాసాని లక్ష్మయ్య, గడ్డం వెంకన్న, బాలస్వామి, అర్జున్, వెన్నముల్ల వెంకటయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

కోదాడ రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలో పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో టిపిసిసి కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అస మానతలపై పోరాడిన ఆదర్శమూర్తి, అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప మానవతావాది, అభ్యుదయవాది అన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పార సీతయ్య, పాలూరి సత్యనారాయణ, ఆవుదొడ్డి ధనమూర్తి, బాగ్దాద్, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, బాల్‌రెడ్డి, బైజాన్, గరిణె శ్రీధర్, కాంపాటి శ్రీనివాస్, ఖాజాగౌడ్, సైదిబాబు, మాతంగి బసవయ్య, పాశం శ్రీను, కర్రి సుబ్బారావు, రజనీకాంత్, ఆలీ, దాదావలి తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో:**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే బాలికల కోసం 1848లో పుణెలో మొదటి పాఠశాలను ప్రారంభించారన్నారు. వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని, సమాజానికి ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచన, చలిగంటి ప్రమీల, దేవరశెట్టి సత్యనారాయణ, కారుమంచి రామకోటి, మునగాల శ్రీనివాస్, వెలివోలు చిట్టయ్య, వంగాల పిచ్చయ్య, చింతల నాగమణి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బీసీ, దళిత, గిరిజన, మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆవుల రామారావు, చింతాబాబు మాదిగ, పంది తిరపయ్య, బచ్చలకూరి నాగరాజు, తుమ్మలపల్లి భాస్కర్, బత్తుల ఉపేందర్, చెవుల నాగేశ్వరరావు, సోమపంగు వెంకయ్య, మీసాల వెంకన్న, పందిపోటు దుర్గారావు, జిల్లా బోస్, పిడమర్తి దశరథ, మహ్మద్ యూసుఫ్, ఖలీల్, నూర్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సామాజిక విప్లవాలకు ఆద్యులు పూలే

కోదాడ రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త, స్ఫూర్తిప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని ఆయన అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రిభాయి పూలేను విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణవాది అన్నారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పయిడిమర్రి సత్యబాబు, కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, గుండెల సూర్య నారాయణ, డాక్టర్ బ్రహ్మం, మేదర లలిత, కోట మధు, కందుల చంద్రశేఖర్, రాయపూడి వెంకట నారాయణ, ఖాజా, బెజవాడ శ్రవణ్, సంపెట ఉపేందర్, బత్తుల ఉపేందర్, సంగిశెట్టి గోపాల్, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, శంకరశెట్టి కోటేశ్వరరావు, కస్తూరి నర్సయ్య, ఈదుల కృష్ణయ్య, వెంకటరత్నం, గంధం పాండు, టిఆర్ఎస్ నాయకులు, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

కోదాడ రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతిరావు గోవిందరావు పూలే 1827, ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించాడన్నారు. పూలే భార్య సావిత్రి భాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలన్నారు. పూలే బాలికల కోసం 1848లో పుణెలో మొదటి పాఠశాలను ప్రారంభించారన్నారు. వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని, సమాజానికి ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కందుల కోటేశ్వరరావు, మదార్‌సాహెబ్, గంధం యాదగిరి, కర్రి శివ సుబ్బారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఆర్‌వో విజయేందర్‌రెడ్డి, ఏఈ అంజలి, శారద, రామారావు, సోమయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక

కోదాడ రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. గొల్ల, కురుమల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీలో పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గొర్రెలను పంపిణీ చేసి ప్రభుత్వ లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మల్లెల రాణి, ఎంపీడీవో విజయశ్రీ, ఎంపీవో తుమ్మల నాగేశ్వరరావు, పశు వైద్యాధికారి నాగేంద్రబాబు, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

నడిగూడెం, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త)

సంఘ సంస్కర్త, విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు, మహిళోద్ధరణకు, కుల వ్యవస్థ నిర్మూలనకు నిరంతరం పోరాడిన ఆదర్శమూర్తి మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి యాతాకుల జ్యోతిమధుబాబు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఆయన ఆశయాలు ఆదర్శం కావాలన్నారు. చేయూత ఫౌ ండేషన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, వైస్ ఎంపిపి బడేటి



వెంకటేశ్వర్లు యాదవ్, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడివో యర్రయ్య, ఎస్ఐ ఏడుకొండలు, రత్నవరం సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నసీమా, మేకల వీరబాబు, బెల్లంకొ ండ సత్యనారాయణ, దున్నా శ్రీనివాస్, ప్రవీణ్, మిట్టగణుపుల మోష, నాగేశ్వరరావు, గంగరాజు, బొల్లం శ్రీనివాస్, నాగార్జున, కన్నెబోయిన మురళీకృష్ణ, వీరన్న, భిక్షం, వీరబాబు, రామకృష్ణ, నవీన్‌కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తులకు అధిక ప్రాధాన్యత

నడిగూడెం, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాటా ్లడారు. గొల్ల, కురుమల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్య క్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీలో పార దర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గొర్రెలను పంపిణీ చేసి ప్రభుత్వ లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, పశు వైద్యాధికారులు అఖిల, రవికుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వ హిస్తు న్న ఆరోగ్య మహిళ కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మహిళలకు 57 రకాల పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళలు దగ్గరలోని ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు. అనంతరం మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సంతాన లేమి, విటమిన్ల లోపం, మూలకాల లోపం, నెలసరి సమస్యలు, అధిక బరువుతో బాధపడుట వంటి సమస్యలకు ప్రత్యేకంగా వైద్యం చేయనున్నట్లు ఆమె తెలిపారు. రక్తహీనత ఉన్న మహిళలకు ప్రత్యేకంగా రక్త పరీక్షలు నిర్వహించి ఐరన్ శాతం తక్కువగా ఉంటే ఐరన్ ఇంజెక్షన్లు ఇస్తామన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి ఆరోగ్య మహిళ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసన్న, కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధా, శ్రీదేవి, మంగ, మహేశ్వరి, గీత, పద్మావతి, రాధా, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం

మునగాల, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త)



అఖిల భారత రైతు సంఘం ఆవిర్భా వ దినోత్సవ వేడుకలు మంగళవారం మండల పరిధిలోని నర్సింహులగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు బుర్రి శ్రీరాములు సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రానున్న ఎన్నికల్లో రైతులు బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని మానుకోవాలన్నారు. స్వామినాధన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలన్నారు. ఏక కాలంలో రుణమాఫీ చేయాలని, రుణ విమోచన చట్టానికై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండవ వెంకట్యాద్రి, సోమపంగు గురువులు, మాజీ సర్పంచ్‌లు నందిపాటి వెంకయ్య, జూలకంటి కొండారెడ్డి, మాజీ ఎంపిటిసి జూలకంటి విజయలక్ష్మి, పిడమర్తి అబ్రహాం లింకన్, సోమపంగు ఈదయ్య, కాంపాటి అచ్చయ్య, పిడమర్తి డానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నడిగూడెం, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త)



స్థానిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర ్యంలో మంగళవారం నడిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి యాతాకుల జ్యోతి మధు బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. రైతులు మధ్య దళారీలను ఆశ్రయించి నష్టపోవద్దన్నారు. రైతులు ఐకెపి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఉపసర్పంచ్ నసీమా, తహసీల్దార్ నాగేశ్వరరావు, వ్యవసాయశాఖ అధికారి రాజగోపాల్‌రావు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వల్లాపురంలో ఇఫ్తార్ విందు

నడిగూడెం, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త)



రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని వల్లాపురం గ్రామంలో మంగళవారం కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి యువసేన ఆధ వ్ర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలను ఆచరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, కాసాని వెంకన్న, కొండా ఉపేందర్, గుండు విజయరామారావు, రామనర్సయ్య, దున్నా ప్రవీణ్‌కుమార్, జానిమియా, వీరబాబు, ప్రదీప్, లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, సైదా, మదార్‌సాహెబ్, సయ్యద్ హుస్సేన్, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వం

నడిగూడెం, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త)




కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రానున్న ఎన్నికల్లో రైతులు బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. అఖిల భారత కిసాన్ సభ(ఎఐకెఎస్) 88వ వార్షికోత్సవాన్ని మండల కేంద్రమైన నడిగూడెం లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని మాను కోవాలన్నారు. స్వామినాధన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలన్నారు. ఏక కాలంలో రుణమాఫీ చేయా లని, రుణ విమోచన చట్టానికై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొరట్ల శ్రీనివాస్, అనంతుల కృష్ణయ్య, నర్సయ్య, నారాయణ, లింగయ్య, యల్లయ్య, లచ్చయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు

మునగాల, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త)

మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ తెలిపారు. మండల కేం ద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 129 మంది విద్యార్థులకు గాను మంగళవారం జరిగిన సాంఘికశాస్త్ర పరీక్షకు 129 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదే విధంగా సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 170 మంది విద్యార్థులకు గాను 170 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.

# ఘనంగా పూలే 196వ జయంతి

మునగాల, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త)



సామాజిక ఉద్యమకారుడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మహాత్మ జ్యోతిరావ్‌పూలే 196వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో సీఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మహాత్మ జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సత్యశోధక్ సమాజాన్ని సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలకు, మహిళాభ్యున్నతి కోసం చేసిన కృషికి ఆయనకు మహాత్మ అనే బిరుదును ఇచ్చారన్నారు. పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు బచ్చలకూరి రమణయ్య, ప్రజా సంఘాల నాయకులు చిట్యాల గురవయ్య, చిట్యాల వేణు, వ్యకాస మండల నాయకులు పోకల మల్సూరు, బచ ్చలకూర గురవయ్య, గోపి, వెంకన్న, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*

నకిరేకల్ పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన ఆశ యాలను స్మరించుకొని జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంట రానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని ఆయన కొనియాడారు. కుల లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్యనందించాలని విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన బార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని





చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. సమాజ పునర్మిణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. జీవితాంతం అస మానతలపై పోరాడిన ఆదర్శమూర్తి మహాత్మా జ్యోతిబాపూలే అని ఆయన అన్నారు. పూలే ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందిస్తున్నారని స్పష్టం చేశారు. బలహీన వర్గాలకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పిటిసి మాధ ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ బాలాజీ నకిరేకల్ మండల అధ్యక్షులు నవీన్‌రావు, నకిరేకల్ పట్టణ అధ్యక్షులు సైదిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మార్కెట్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇస్రో యంగ్ సైటింస్ట్ అవార్డుకి ఎంపికైన న్యూ విజన్ స్కూల్ విద్యార్థి

*నకిరేకల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*

ఇస్రోవారు దేశవ్యాప్తంగా నిర్వహించిన యువిక 2023 యంగ్ సైటింస్ట్ అవార్డుకి తమ పాఠశాలకు చెందిన (న్యూ విజన్) 9వ తరగతి విద్యార్థి శివాంజన్‌రెడ్డి తండ్రి శ్రీనివాస్‌రెడ్డి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.అశోక్ కుమార్ తెలియజేశారు. ఈసందర్భంగా పాఠశాలలో నిర్వహించిన విద్యార్థి సన్మాన కార్యక్రమంలో నకిరేకల్ మండల విద్యాధికారి ఎం నాగయ్య పాల్గొని యంగ్ సైటింస్ట్ అవార్డుకి ఎంపికైన విద్యార్థి మరియు తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. దేశవ్యాప్తంగా ఇస్రో వారు అన్ని రాష్ట్రాల నుండి



మొత్తం 350 మందిని యంగ్ సైంటిస్ట్ అవార్డుకి ఎంపిక చేయగా మొత్తం తెలంగాణ నుండి కేవలం ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యా ర్థులలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి కేవలం ఒకే ఒక విద్యార్థి తమ (న్యూ విజన్ స్కూల్) నుండి ఎంపికయ్యారని అలాగే మే 14 నుండి 26వ తేది వరకు హైద్రాబాద్ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌లో జరిగే యంగ్ సైంటిస్ట్ ఇంట్రక్షన్ క్యాంపు ప్రోగ్రాంకు ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బి.అశోక్‌కుమార్ మరియు యాజమాన్యం తెలియజేశారు. ఈ కార్యకమంలో పాల్గొన్న విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ న్యూ విజన్ స్కూల్ పాఠశాలలో నిర్వహించే సైన్స్‌ప్రాజెక్టు మరియు డిబెట్స్ అవగాహన తరగతుల వల్లే ఈ విజయం సాధించడం జరిగి ందని శ్రీనివాస్‌రెడ్డి తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సైన్స్ గైడ్ టీచర్ మరియు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

*నకిరేకల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పార్టీ పక్షాన ఘనంగా నిర్వహించారు. ఈ రోజు మహాత్మాజ్యోతిరావు పూలే 197 జయంతి సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, యండి యూసుఫ్, బీరవోలు ఉపేందర్‌రెడ్డి, చింతల శ్రీనివాస్ యాదవ్, అబ్దుల్ మజీద్, దీకొండ ధనమ్మ, చెనగోని రాజశేఖర్ గౌడ్, చెరుపల్లి సైదులు, పశుపతి, దైద సురేష్, వంటెపాక సతీష్, నల్లగొండ సాయి, శ్రవణ్, పందిరి సతీష్, రాపోలు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకుల సౌకర్యార్థం

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 11 ప్రభాతవార్త*



వేసవి కాలం సందర్భంగా నార్కట్‌పల్లి బస్టాండ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ కూలర్‌ను స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం ఆర్‌టిసి వారు వాటర్ కూలర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి డిపోమేనేజర్, సూపర్ వైజర్లు, మరియు ప్రయాణీకులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిభా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంచికంటి వెంకటేశ్వర్లు

*గుర్రంపోడ్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్‌లోని ఎంపిడివో కార్యాలయంలో సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అణచివేత, కుల వివక్షత, అంటరానితనం, పౌరహక్కుల విని యోగము మొదలగు వాటి సాధనకై పోరాడి కోట్లాది ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి స్త్రీ సాధికారత కల్పనకు కృషి చేసిన మహానీయులు, స్త్రీల అబి వృద్ధియే సమాజాభివృద్ధిగా భావించి స్త్రీ విద్యకు కృషి చేసిన దార్శనికులు సంఘసంస్కర్త మహిళోద్ధారకుడు మహాత్మా జ్యోతిబాపూలే అని కొని యాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి సామల బొజ్జయ్య, మండల సీనియర్ నాయకులు తరి వెంకటయ్య, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

*అనంతగిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ తెలిపారు. మండల పరిధిలోని త్రిపురవరం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో మంగళవారం జరిగిన సాంఘికశాస్త్రం పరీక్షకు 109 మంది విద్యార్థులకు గాను 109 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## సామాజిక కార్యకర్తగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాటానికి బాటలు వేసిన క్రాంతికారుడు పూలే

### వివక్ష లేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే

### మహాత్మా జ్యోతిరావు గోవింద్‌రావ్ పూలే జయంతి వేడుకలలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*

మహాత్మాజ్యోతిరావు గోవింద్ పూలే జయంతి సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయం నందు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, సంఘ సంస్కర్తగా, వర్ణవివక్షకు వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన క్రాంతి కారుడు పూలే అని స్మరించుకున్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబాపూలే అని కొనియాడారు. దళిత బహుజనోద్ధరణ కోసం జీవితకాలం పూలే చేసిన కృషి భారత సమాజంలో విప్లవాత్మక మార్పులకు బాలు వేసిందన్నారు. తన సహచరి సావిత్రిబాయి పూలేకు విద్యాబుద్ధులు నేర్పి దేశంలో ప్రథమ ఉపాధ్యాయురాలిని చేసి స్త్రీ విద్యకు బాటలు వేసిన ఘన



పూలేకు దక్కుతుందన్నారు. పూలే ఆశయ సాధన దిశగా నిరంతర కృషి చేయాలని పునరుద్ఘటించారు. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, స్థానిక కౌన్సిలర్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మజ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జెడ్పిటిసి గాలి సరితా రవికుమార్

*గుర్రంపోడ్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*

సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అణచివేత, కుల వివక్షత, అంటరానితనం, పౌరహక్కుల వినియోగము మొదలగు వాటి సాధనకై పోరాడి కోట్లాది ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి స్త్రీ సాధికారత కల్పనకు కృషి చేసిన మహానీయులు, స్త్రీల అభివృద్ధియే సమాజాభివృద్ధిగా భావించి స్త్రీ విద్యకు కృషి చేసిన దార్శనికులు సంఘసంస్కర్త, మహిళోద్ధారకుడు మహాత్మాజ్యోతిబాపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుర్రంపూడ్ సర్పంచ్ ఎస్‌కె సైద్మియామదర్శ, ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య, బీసి సంఘం మండల అధ్యక్షులు రావుల సైదులు గౌడ్, రావుల శ్రీను, జాల యాదయ్య, మేకల కోటిరెడ్డి, పులకరం యాదయ్య, బొడ్డుపల్లి జగదీష్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

శాలిగౌరారం 11 ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాహుల్ గాంధీని చూసి భయపడుతుందని అందుకే అతని పట్ల కక్ష తీర్చుకునే విధంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ ఆదాని, అంబానీ చేతిలో కీలుబొమ్మగా మారి వారి తప్పులను ఎత్తి చూపుతున్న రాహుల్ గాంధీని పార్లమెంట్ నుండి సస్పెండ్ చేయడం అది చాలదు అన్నట్లు అధికారిక బంగ్లాను ఖాళీ చేపించడం చేశారని అన్నారు. ప్రధాన మంత్రులుగా ఈ దేశం కోసం రాహుల్ నానమ్మ ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు ముష్కరుల చేతిలో హతమయ్యారని అలాంటి కుటుంబంలోని వ్యక్తికి రక్షణ తొలగించడం హేయమైన చర్య అన్నారు. వెంటనే రాహుల్ గాంధీకి తొలగించిన భద్రతను నియమిస్తూ గతంలో కంటే రెట్టింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు పాకాల సతీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పెరమాండ్ల నరేష్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కృష్ణ, గురజాల ఎంపిటిసి నక్క శంకరమ్మ మల్లేష్, ఎన్ఎస్‌యుఐ



మండల ఉపాధ్యక్షులు కల్లకుంట్ల రమేష్, అంబర్‌పేట గ్రామ ఉపాధ్యక్షులు రమేష్, తిరుమలాయనిగూడెం యూత్ అధ్యక్షులు పెండెలా వినయ్, కొత్తపల్లి యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, మనమిద్దెయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగం శ్రీకాంత్, మండల సీనియర్ నాయకులు వల్లూర్ శ్రీను, గరిగంటి శంకర్, దొంతూరి శంకర్, చెరుకు జాని, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గండసిరి నాగరాజు, బాషబోయిన అంజి, బొల్లపెల్లి నరేష్, సాయి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాను చనిపోతూ మరో ముగ్గురికి ప్రాణదానం చేసిన మహిళ

నూతనకల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



తాను చనిపోతూ ముగ్గురికి ఓ మహిళా తన అవయవాలను దానం చేసి ప్రాణదానం చేసిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో జరిగింది. కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఏనిగతల బక్కమ్మ ఆరోగ్యరీత్యా ఒక్కసారిగా బీపీ పెరగడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నదని తెలియజేయగా తాను చనిపోతానని తెలిసి కూడా తన కుటుంబ సభ్యుల అనుమతితో తన అవయవాలను దానం చేసి మరో ముగ్గురికి ప్రాణం పోసిందని తెలిపారు. అనంతరం ఆమె అంతిమ సంస్కారాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే

శాలిగౌరారం 11 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామిగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు చిత్రటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే పోరాట జీవిత చరిత్రను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్య పుస్తకంలో చేర్చాలని అదేవిధంగా బిసిలకు జనాభా థమాషా ప్రకారం విద్య, ఉద్యోగ ఆర్థిక మరియు రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. బిసిలందరూ మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో రాజ్యాధికారం సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అయితగోని వెంకన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబిసి సీనియర్ నాయకులు నిమ్మల కృష్ణమూర్తి, గురజాల ఎంపిటిసి నక్క శంకరమ్మ మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింత ధనుంజయ, బిఆర్ఎస్ పార్టీ ఎన్జీకొత్తపల్లి



సర్పంచ్ ఒగోటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేష్, బిఆర్ఎస్ మండల కార్యదర్శి నిమ్మల సురేష్, కోటగిరి రమేష్, చిలుకూరు సాయితేజ, భూపతి శ్రీను, కప్పల అశోక్, కొప్పు సైదులు, మారోజు ఉదయ్‌చారి, బొడ్డు గణేష్, బండారు ఉపేందర్, బండారు రాజు, దొంతూరి శంకర్, బొల్లేపల్లి నరేష్, ఒగోటి బద్రి తదితరులు పాల్గొన్నారు.

# బహదూర్ పేట రైతుల గోస వినండి

ఆలేరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పేట రైతుల గోస వినండి అంటూ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి రైతులు వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం స్థానిక బహదూర్ పేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కాగా రైతులు రెండు సంవత్సరాల నుండి పడుతున్న బాధను ఎమ్మెల్యేకు మోర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వార్డు రైతులు మాట్లాడుతూ బహదూర్ పేట నుండి కమ్మగూడెం గ్రామానికి గ్రామ ప్రజలు రైతులు వెళ్లటకు పానాది కలదు. కానీ ఇట్టి పానాదిలో కమ్మగూడెం గ్రామప్రజలు వారు వాడుకుంటున్న నీరును వదలడం వలన కనీసం పానాది వెంబడి నడవడానికి వీలు లేకుండా తయారైనది. ఇట్టి పానాదికిక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు మంజూరు చేయాలని కోరారు. కనీసం రైతులు తాము పండించిన పంటను కూడా తమ పొలాల నుండి తీసురాలేని పరిస్థితి నెలకొన్నదని రైతులు వాపోయారు.

# రాజకీయాలన్నీ ప్రభుత్వాసుపత్రిలోనే

-డిప్యూటేషన్ రద్దు చేసి రాజాపేటకు మహిళా డాక్టర్ రావాలి
-మహిళా డాక్టర్ రాకపోతే ఆందోళన చేస్తాం
-రాజాపేట జనరల్ బాడీలో ఏకగ్రీవ తీర్మానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన జనరల్ బాడీ సమావేశం రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ భరత్ విషయంపై ఒకింత చర్చ జరిగింది. రాజాపేటకు మంజూరైన మహిళా డాక్టర్ పోస్టులో వచ్చిన మహిళ డాక్టర్‌ను ఇతర ప్రాంతానికి డిప్యూటేషన్ చేయడం ఎంతవరకు న్యాయమని, రాజాపేట మండలానికి మహిళా డాక్టర్ అవసరం లేదా అని ప్రశ్నించారు. రాజాపేట మండలంలో పలువురు ముఖ్యఅధికారులు డిప్యూటేషన్‌లో పనిచేయడంతో సరిగ్గా పనులు సాగడం లేదని, వైస్ ఎంపీపీ కాయితీ శ్రీనివాస్ రెడ్డి వివరించారు. రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఎక్కువ రాజకీయాలు జరుగుతున్నాయని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న డాక్టర్ భరత్‌పై ఆయన ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే జనరల్ బాడీ సమావేశంలోగా రాజాపేటకు మహిళా డాక్టర్ రావాలని ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న పొరపాట్లు పునరావృతం కావద్దని, సమిష్టి కృషితోనే ఆసుపత్రిలో సేవలు అందుతున్నాయని జిల్లా వైద్యాధికారికి, కలెక్టర్లకు రాజాపేటలో మహిళా డాక్టర్ ఉండడం ఇష్టం లేదా అని రేణిగుంట, రాజాపేట గ్రామల సర్పంచ్‌లు బూరుగు భాగ్యమ్మ, ఆడెపు ఈశ్వరమ్మలు అన్నారు. జిల్లా మారుమూల మండలమైన రాజాపేటలో మహిళా వైద్యాధికారి సేవలు ఎంతో అవసరమని, ఇలాంటి నిర్ణయాలతో మండల ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని వైస్ ఎంపీపీ అన్నారు. ఈ విషయంపై మండల సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అనంతరం జరిగిన వివిధ అంశాలపై



మామూలుగా చర్చలు సాగాయి. కొందరు అధికారులు సమావేశానికి రాకపోవడం గతంలో జరిగిన సమస్యల చర్చలపై తీర్మానాలపై చర్చ జరగకపోవడం పట్ల రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రేణిగుంట ఎంపీటీసీ బొడ్డుల మౌనిక నగేష్‌లు అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజాపేటలో జనరల్ బాడీ ఏర్పాటు ఉద్దేశాలు నెరవేరడం లేదని అన్నారు. ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్, వైస్ ఎంపీపీ కాయితీ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంఈఓ జంగిటి కృష్ణ, విద్యుత్తు ఏఈ చంద్రశేఖర్, వైద్యాధికారి భరత్, పశువైద్యాధికారి చంద్రారెడ్డి, ఏపీఎం నరసింహ, వ్యవసాయ అధికారి మాధవి, ఆర్ఐ సలీం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

-గ్రామపంచాయతీ స్థలాలను కాపాడలంటూ జనరల్ బాడీలో వినతి



రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ స్థలం ఆక్రమణకు గురవుతుందని చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఇతర ప్రతినిధులు మంగళవారం జనరల్ బాడీ సమావేశంలో వినతిపత్రం అందజేశారు. నెహ్రూ నగర్ 1వ వార్డులో 80 గజాల స్థలం గ్రామపంచాయతీ పరిధిలో ఉందని చల్మెడి వెంకటేష్ అనే వ్యక్తి అక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ విషయంపై గ్రామ పెద్దలు అన్ని పార్టీల నాయకులు స్పందించి గ్రామపంచాయతీ స్థలాన్ని కాపాడాలని కోరారు. రాజాపేట రెవెన్యూ పరిధిలోని 172 సర్వే నెంబర్లు 8:20 ఎకరాలకు పైగా కందాల శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి వెంచర్ల ఏర్పాటు చేసి, ప్లాట్ల విక్రయం చేస్తున్నాడని, గ్రామపంచాయతీకి రావలసిన 10శాతం స్థలాన్ని అప్పగించాలని, అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని రాజాపేట సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజులు కోరారు.

## అంటరానితనంపై పోరాడిన మహనీయులు పూలే

తిరుమలగిరి 11 ప్రభాతవార్త



సమాజాన్ని మేలుకోల్పేందుకు అంటరానితనంపై పోరాటం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి సోమన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సేవ్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వెనకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. నిరుద్యోగుల పక్షాన రాజకీయాలకు అతీతంగా వైఎస్ షర్మిలక్క ఆదేశం మేరకు తెలంగాణ సేవ్ లోగోను ఆవిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మక్బూల్, మందుల రాము, ఇస్మాయిల్, అంజయ్య, చింతకుంట్ల పరమేష్, ప్రేమ్‌కుమార్, శంభయ్యనాయుడు, వెంకన్న, సురేందర్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## 16న మోడల్ స్కూల్ పరీక్ష

తిరుమలగిరి 11 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని అనంతారం గ్రామ మోడల్ స్కూల్లో చేరడానికి ప్రవేశ పరీక్ష ఈ నెల 16న నిర్వహిస్తామని ప్రిన్సిపల్ వేముల బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి ప్రవేశానికి 100 సీట్లకు గాను పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని తెలిపారు. 7,8,9,10 తరగతులలో మిగిలి ఉన్న సీట్లకు పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో తీసుకోవాలని ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన

తిరుమలగిరి 11 ప్రభాతవార్త




మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన గొర్రెల పంపిణీపై ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీపై గొర్రెల కాపరులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గతంలో డిడిలు కట్టిన వారికి నేడు రెండో విడతలో లబ్ధిదారులకు ప్రభుత్వం త్వరలోనే వారి ఖాతాలో నగదు బదిలీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుజాత, తహసీల్దార్ రమణరెడ్డి, ఎంపిఓ మారయ్య, పశు వైద్యాధికారి రజిత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గొల్ల కురుమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పట్ల హర్షం

తిరుమలగిరి 11 ప్రభాతవార్త



డా.బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని నడిబొడ్డున నిర్మించడం గర్వించదగ్గ విషయమని బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు కందుకూరి లక్ష్మయ్య అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మున్సిపల్ మంత్రి కెటిఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజకీయ వ్యవస్థలో పెను మార్పులు తీసుకవచ్చి తాను అందించిన రాజ్యాంగం ద్వారా కుల మతాలకతీతంగా సమాన హక్కులు రిజర్వేషన్లు కల్పించిన మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్‌కు దక్కిన గౌరవానికి ఆయన కొనియాడారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా భారీ విగ్రహ ఏర్పాటు ప్రారంభానికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పని చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని ఆయన కొనియాడారు.

## డిడి లేకుండా నగదు బదిలీ చేయాలి

తిరుమలగిరి 11 ప్రభాతవార్త



గొర్రెల పెంపకందారులకు ప్రభుత్వం డిడిలు కట్టించుకోకుండా నగదు బదిలీ చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం గొల్ల కురుమలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల బదులు నగదు ఇవ్వాలని డిడి లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక గొల్ల కురుమకు 5 లక్షల రూపాయలు వారి అకౌంట్‌లో జమ చేయాలని చెప్పారు. చదువుకున్న విద్యార్థులు వ్యాపారం చేసుకోవడం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడారి లింగయ్య, మల్లేష్, సోమయ్య, కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో మార్కెట్‌ను అభివృద్ధి చేస్తా

తిరుమలగిరి 11 ప్రభాతవార్త



అందరి సహకారంతో తిరుమలగిరి మార్కెట్ యార్డును అభివృద్ధి చేస్తానని తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం మార్కెట్ యార్డులో ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతిగా పనిచేస్తున్నారని అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు రైతుబంధు, రైతు భీమా, రుణమాఫీ, 24 గంటల విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తుంగతుర్తి ప్రాంతానికి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సహకారంతో తీసుకొచ్చి రైతుల బీడు భూములను సాగులోకి తెచ్చారని చెప్పారు. రైతులకు మద్దతు ధర కల్పించడానికి కృషి చేస్తామని అన్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో 4 లక్షల 80 వేల బస్తాలు కొనుగోలు చేశామని ఈ సీజన్‌లో 5 లక్షల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. మొదట మార్కెట్ గెస్ట్‌హౌజ్ ముందు జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సూపర్‌వైజర్ అల్తాఫ్, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్, డైరెక్టర్లు సామ అంజనేయులు, లింగయ్య, కమిషన్‌దారులు నర్సింహ్మారెడ్డి, సుధాకర్, సుదర్శన్, నాగయ్య, సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో ముందస్తు మాక్ డ్రిల్

తిరుమలగిరి 11 ప్రభాతవార్త



తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఆరోగ్య సిబ్బందితో మాక్ డ్రిల్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.వందన మాట్లాడుతూ ప్రజలు కోవిడ్ పట్ల నిర్లక్ష్యం చేయకుండా సామాజిక దూరం, మాస్కులు ధరించుట, శానిటైజర్ వాడడం పాటించాలని కోరారు. అవసరమైన వారికి కరోనా పరీక్షలు నిర్వహిస్తారని అవసరమైన వారికి ఆక్సిజన్ ద్వారా అత్యవసర సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిచ్చునాయక్, డా.వానవి, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, రేణుక, నాగమణి, తేజస్విని, మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల కోసం ప్రత్యేక పొదుపు పథకం

నాగారం 11 ప్రభాతవార్త

తపాలాశాఖ మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా సమ్మాన్ పొదుపు పథకాన్ని ప్రవేశపెట్టిందని నాగారం సబ్ పోస్టు మాస్టర్ మంజుల అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం కింద డబ్బులు పొదుపు చేసుకున్న వారికి 7.5 శాతం వడ్డీ లభిస్తుందని అన్నారు. ఈ పథకం ద్వారా గరిష్టంగా 2 లక్షల వరకు పొదుపు చేసుకునే అవకాశం ఉందని సూచించారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిపిఎంలు నర్సయ్య, జలాల్, యాకుబ్, స్వరూప, మహేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిడి ఆవిష్కరణను విజయవంతం చేయాలి

నాగారం 11 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన ప్రజా గాయకుడు పేరాల యాదగిరి రచించి పాడిన సిడి ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం నాగారం ఎక్స్ రోడ్డులో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్న ఊరు మీద మమకారంతో పాటలు రాసి సిడి రూపంలో ఆవిష్కరణ చేయడం గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొట్టు సురేష్, యెలమకంటి సోమన్న, వంగూరు కుమార్, ఆకుల నరేష్, ఈదుల రవి, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో పూలే జయంతి

నాగారం 11 ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నాగారం బిఎస్‌పి మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి బిఎస్‌పి తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు కమటం శోభ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ విద్య లేకనే దేశం పురోగతి సాధించడం లేదని గుర్తించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని ఆమె కొనియాడారు. తన జీవితాంతం విద్య అభ్యున్నతి కోసం పరితపిస్తూ భారత సమాజానికి దిక్సూచిలా మారిన నిజమైన మహాత్ముడు జాతిపిత అని అన్నారు. పూలే ఉద్యమాన్ని కొనసాగించిన మహనీయుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి మండల పార్టీ అధ్యక్షుడు ఈదుల యాదగిరి, నియోజకవర్గ క్యాడర్లు మల్లేపాక వెంకటేష్, కొమ్ము శ్రీకాంత్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మనీష, తుంగతుర్తి అధ్యక్షులు కొమ్ము జయరాజ్, దాసరి శ్రావన్‌కుమార్, తొడుసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి

తిరుమలగిరి 11 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్, పూలే చౌరస్తాలో మంగళవారం జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తెలంగాణ రాష్ట్ర నాయకులు కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ ఈ తరం విద్యార్థులకు పూలే, అంబేద్కర్ ఆశయాలను ఈనాటి తరానికి అందించవలసిన బాధ్యత మేధావులపై, ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జంబుదీప జన సమితి రాష్ట్ర నాయకులు పత్తెపురం యాదగిరి, ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులు కందుకూరి సోమయ్య, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, విద్యార్థి ఉద్యమాల నాయకుడు కందుకూరి ప్రవీణ్, సిపిఐ జిల్లా నాయకులు యాదగిరి, పోరెల్ల లక్ష్మయ్య, కడెం మల్లయ్య, కొత్తగట్టు యాదగిరి, శ్రీకాంత్, సోమయ్య, రఫీ, సోమేష్, తెలంగాణ ఉద్యమ రథసారధి మందుల శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ అభినందనీయం

శాలిగౌరారం 11 ప్రభాతవార్త

మండుతున్న ఎండలకు ఉపశమనం కలిగేందుకు పదవ తరగతి వార్షిక పరీక్షలు రాసే 350 మంది విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణగౌడ్ సహకారంతో శాలిగౌరారం తహసీల్దార్ ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్య పంపిణీ చేశారు. మండలంలోని శాలిగౌరారం జడ్పి స్కూల్, గీతాంజలి స్కూల్, మాదారంలోని జడ్పి స్కూల్ పదవ తరగతి సెంటర్లలోని విద్యార్థులకు, ఇన్విజిలేటర్స్‌కు, పోలీస్, వైద్య సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు పరీక్షల సమయంలో విద్యార్థులకు మజ్జిగను అందజేయడం అభినందనీయమని అన్నారు. ఆరు రోజుల పాటు పరీక్షలు ఉన్నన్ని రోజులు చల్లని మజ్జిగను విద్యార్థులకు పంపిణీ చేయడం పట్ల క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బుడిగె



శ్రీనివాసులు, దునుక వెంకన్న, ఉపాధ్యక్షులు బచ్చు ఆంజనేయులు, సభ్యులు చామల మహేందర్‌రెడ్డి, మారం వేణుగోపాల్‌రెడ్డి, చిరబోయిన శ్రీనివాస్, రామడుగు వెంకట్రామశర్మ, గుండ్ల రాంమూర్తి, దాచవరం జగదీష్‌బాబు, మద్ది వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ కుమార్‌రెడ్డి పరామర్శ

మోతె, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



మండల కాంగ్రెస్ నాయకులు సామ వెంకట్‌రెడ్డి తల్లి సుగుణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సబ్యులతో మాట్లాడారు. లాల్ తండాలో మాజీ జెడ్పీటీసీ మాతృ నాయకుని కలిశారు. మండలంలో రాజకీయ పరిస్థితులపై వారితో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణరెడ్డి, వంగనీటి రామారావు, ముదిరెడ్డి, మధుసుదన్‌రెడ్డి, మంజూలా రెడ్డి, సామరామ్‌రెడ్డి, బొడ్డు నర్సయ్య, సర్పంచ్ నాగు నాయక్ పాల్గొన్నారు.

## గ్రామీణ ఘంటసాలకు తిరుపతిలో సాహితి పురస్కారం

ఆత్మకూర్ఎస్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన గ్రామీణ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు ప్రపంచ తెలుగుసాహితి పురస్కారంతో ఘనసన్మానం పొందారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో ఈ నెల 9, 10 తేదీలలో జరిగిన అంతర్జాతీయ సాహితి సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 48 గంటల గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు కోసం నిర్వహించిన ఏకదాటి సాంస్కృతిక కార్యక్రమాలలో మండల కేంద్రానికి చెందిన బుర్రి వెంకటేశ్వర్లు ఘంటసాల పాటలను పాడి ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వెంకటేశ్వర్లు ఘన సన్మానం పొందారు. తన ప్రతిభను గుర్తించిన కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తి మండి ప్రతాప్, నిర్వాహకులు వెంకటేశ్వర్లు, ప్రశంసా పత్రము షీల్డ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు గుర్తింపు తెచ్చిన వెంకటేశ్వర్లను సూర్యాపేట జిల్లా నాటకాల సమాఖ్య అద్యక్షులు అభినందించారు.

## మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

మహాత్మజ్యోతిరావుఫూలే జయంతిని స్థానిక మండల పరిషత్ కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగయ్యశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, ఎంపీడీవో యాదగిరి, స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం

పెన్‌పహాడ్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగందర్ అధ్యక్షత నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి వివిధ సంక్షేమ పథకాలు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పాటు పడుతున్నాయని ఆయన అన్నారు. మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనానికి అన్ని గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.

## అందుబాటులో విద్యార్థుల హాల్ టికెట్లు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

అనాజిపురం ఆదర్శ పాఠశాలలో( టీఎస్ మోడల్ స్కూల్ అనాజిపురం) 2023/24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చేరుటకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ది. 16/04/2023న నిర్వహిస్తుండగా హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపల్ గుంజా ప్రమీల తెలిపారు.

## మన ఊరు మనబడి పనులను పరిశీలించిన ఎంపీపీ

పెన్‌పహాడ్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తంగేళ్లగూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో బాగంగా ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంపీపీ నెమ్మాది బిక్షం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి ద్వారానే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ దేశ గాని శ్రీనివాస్‌గౌడ్, గ్రామశాఖ అద్యక్షులు నరేష్‌గౌడ్, కాశయ్యగౌడ్, పాఠశాల ఉపాధ్యయులు తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మజ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలకు హాజరై మాట్లాడారు. దళిత బహుజనుల అభ్యున్నతి కోసం వారికి విద్యతోపాటు హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి పూలే అని వారు కొనియాడారు. ఆనాడు కుల వివక్షతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పూలే దంపతులు ముఖ్యపాత్ర వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ, శశికళ పంచాయితీ కార్యదర్శిలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి

నాగారం 11 ప్రభాతవార్త



నాగారం మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలో, అన్ని గ్రామపంచాయతీలలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూరం మణి వెంకన్న, తహసీల్దార్ గోలి హరిశ్చంద్రప్రసాద్, ఎంపిడిఓ గాలి శోభరాణి, డిప్యూటీ తహసీల్దార్ షాహినిబేగం, ఎంపిఓ దారా శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఉప్పలయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్‌లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నాగారం 11 ప్రభాతవార్త

సబ్బండ వర్గాల సంక్షమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. యాదవుల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గాలి శోభరాణి, పశు వైద్యాధికారి బత్తుల రవి, ఎంపిఓ దారా శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## దిశ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

అర్వపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



దిశ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గొల్లబోయిన అంబేద్కర్ కుష్టు రోగులకు అన్నదానం చేశారు. నల్గొండలో కుష్టు వ్యాదిని పడిన రోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఆయన తల్లి గొల్లబోయిన పుష్పలత స్మారకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాద్యాయులు గొల్లబోయిన అక్కులు, అనురాధ, అన్వేష్, చింతమల్లసాగర్, రెంటాల కరుణ కుమార్, పగిడిమర్రి చిన్న శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆర్టీసీ వారు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవా: ఇంచార్జి శ్రీనివాస్

పెన్‌పహాడ్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



తెలంగాణ ఆర్టీసీ వారు దివ్యాంగులకు 50శాతం రాయితీతో అందిస్తున్న ఉచిత బస్‌పాస్ అవకాశాన్ని ప్రతి ఒక్క దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఇంచార్జి శ్రీనివాస్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో నిర్వహించిన ఆర్టీసీ వారి ఉచిత బస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీ వారు దివ్యాంగులకు బస్ కేంద్రాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఈ అవకాశం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రామన్నగూడెం కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన డీఎంహెచ్ఓ హర్షవర్ధన్

ఆత్మకూర్ఎస్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

అంధత్వాన్ని నిర్మూలించుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి డిఎంహెచ్ఓ హర్షవర్ధన్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని రామన్నగూడెంలో 4 రోజులుగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దృష్టిలో పాలను సంపూర్ణంగా నివారించుకొనుటకు ప్రతి ఒక్కరు కంటి వెలుగు ప్రోగ్రం ద్వారా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డీఆర్ రాజ్‌కుమార్, క్యాంపు మెడికల్ ఆఫీసర్ టి భవాన్ని, హెల్త్ ఎడ్యుకేషన్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్



శ్రీను, డిఈఓ సతీష్, ఆర్డో సరిత, క్యాంపు కోఆర్డినేటర్ రంగమ్మ, ఏఎన్ఎం లు సల్వాది నిర్మల, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

మోత్కూరు, ప్రభాతవార్త :

వెనుకబడిన కులాల కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి, మహాత్మ జ్యోతిరావుపూలే అని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం జ్యోతిరావుపూలే 197వ జయంతిని పురస్కరించుకుని మున్సిపాలిటీ కేంద్రంలోని ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, సీపీయం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లు యాదగిరి ఆయన విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మున్సిపల్ కౌన్సిలర్లు పురుగుల



వెంకన్న, మాజీ ఎంపీటీసీ జంగ శ్రీను, ఎస్టీ, ఎస్సీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, పానుగుల విష్ణుమూర్తి, మర్రి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావుపూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

మోత్కూరు, ప్రభాతవార్త :

జ్యోతిరావుపూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి సెలవు దినాన్ని ప్రకటించాలని బీఆర్ఎస్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గద్దం నర్సింహా, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు అవిశెట్టి అవినిమల్లు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో.ఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహా, బీసీ సంఘం జిల్లా



నాయకులు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, బయ్యని రాజు, గుండగోని రామచంద్రగౌడ్, ఎడ్ల శ్రీనివాస్, కురాకుల అంజయ్య, కారుపోతుల వెంకన్న, ఉయ్యాల అంజయ్య, వారాల యాదగిరి, ఇలగొండ మత్స్యగిరి, ఉరిమిల్ల రాములు, బత్తిని ప్రభాకర్, అన్నెపు నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# సుశ్మిత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం

మోత్కూరు, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ రెండవ సారి ఎన్నికైన డా.జీ.లక్ష్మీనరసింహారెడ్డిని జిల్లా ఎంపీ మెంబర్లు గొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎస్.ఎస్.చారి, పన్నాల శ్రీనివాసరెడ్డిలను సుశ్మిత గ్రామీణ వైద్యుల సంఘం అడ్డగూడూరు మండల ప్రతినిధులు మోత్కూరులో బుధవారం ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంతాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు గ్రామీణ వైద్యులు సహకరించాలని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డా. జీ.లక్ష్మీనరసింహారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల సుశ్మిత గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు సాయిబాబా, ప్రధాన కార్యదర్శి బండారు ధనుంజయ, జిల్లా ఈసీ మెంబర్ జయగణేష్, డా.వామనాచారి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

మోత్కూరు, ప్రభాతవార్త :

యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున మార్కెట్‌తో పాటు పలు గ్రామాలలో ఐకేపీ కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని వెంటనే



కొనుగోలు చేయాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూరులో విలేకర్లతో మాట్లాడుతూ .. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయకపోవడంతో ధాన్యాన్ని దళారులకు అమ్ముకుని రైతులు మోసపోతున్నారని నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురు గాలులతో నష్టం జరుగుతున్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ మండల నాయకులు వెంద యాదగిరి, పిట్టల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి

మోత్కూరు, ప్రభాతవార్త :

మహాత్మజ్యోతిరావుపూలే జయంతి ఉత్సవాలను బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య, మున్సిపల్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ముత్తినేని తిరుమలేష్, బీజేపీ జిల్లా నాయకులు గౌరి శ్రీనివాస్, మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు భయాన్ని రాజు, నాయకులు సొల్లేటి నరేష్, చేకూరి మల్లేష్, ఎడ్ల రాము,



కందుకూరి ప్రకాష్, టంగుటూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబాయ్ పూలే ఆశయాలను సాధించాలి:

ఆలేరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



: మహాత్మజ్యోతిబాయ్ పూలే ఆశయాలను సాధించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరి శంకర్‌గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో మహాత్మ జ్యోతిబాయ్ పూలే జయంతి పురస్కరించుకొని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి తునికి దశరథ, ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శులు, పులిపలుపుల శ్రీనివాస్‌గౌడ్, ఆలేరు పట్టణ కార్యదర్శి అయిలి సందీప్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

పెద్దవూర, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



పరమ పూజ్యులు ప్రపంచ విశ్వ విజ్ఞాన వేత్త మహాత్మా జ్యోతిరావు పూలే 190వ జయంతి ఉత్సవ వేడుకలు పెద్దవూర మండల కేంద్రంలో మంగళవారం జాతీయ విగ్రహాల నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహాల నిర్మాణ కమిటీ మండలాధ్యక్షులు పులిమాల కృష్ణారావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాలకు, సమాజంలో ఉన్న స్త్రీలకు ఆరాధ్యనీయుడని విద్య, విజ్ఞానం పెంపొందించడానికి ఆయన త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడ్డి లింగయ్య, బొంగరాల వెంకటేశ్వర్లు, ఆదెపు నాగార్జున, బొనిగే విద్యాసాగర్, కోక దేవదాస్, బీసీ నాయకులు తగరం శ్రీను, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# ఆడపిల్లలను రక్షిద్దాం.. చదివిద్దాం

పెద్దవూర, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



ఆడపిల్లలను రక్షిద్దాం చదివిద్దాం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని సిడిపిఓ గందం పద్మావతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని హిల్‌కాలనీ ఆదర్శ బాలికోన్నత పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఆరోగ్యం, సామాజిక ఎదుగుదల వైపు నడిపించి బాలికలను అన్ని రంగాల్లో నడిపించాలన్నారు. హుందాగా జీవించడానికి, తన హక్కుల గురించి తెలుసుకోవడానికి, బాలికను రక్షించి, చదివించడం తల్లిదండ్రులు కర్తవ్యంగా ఎంచుకోవాలని తెలిపారు. అమ్మాయిలకు మెరుగైన అవకాశాలతో కల్పిస్తే తమ సత్తా చాటుతున్నారని అన్నారు. భ్రూణ హత్యలు, పౌష్టికాహార లోపాలు, అనారోగ్యం, అవిద్య, బాల్య వివాహాలు, అక్రమ రవాణా వంటి సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అబ్బాయిలతో పోలిస్తే ఏడాదిలోపు అమ్మాయిల మరణాలు అత్యధికంగా ఉంటున్నాయని ఆడపిల్ల గుండెల మీద కుంపటి అనే భావన సమాజంలో తీవ్రంగా ఉందని కడుపులో ఉన్నది ఆడశిశువని తెలియగానే గర్భం తీయించుకుంటున్న తల్లిదండ్రులు ఇప్పటికి ఉన్నారని అలా చేయడం నేరమని తెలిపారు. బాల్య వివాహాలు, బ్రూణ హత్యలు, శిశువిక్రయాలు చట్టరీత్యా నేరమని వాటిని ప్రోత్సహించిన వారు శిక్షార్హులని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ గౌసియాబేగం, ఉపాధ్యాయులు రవికుమార్, శంకరయ్య, నాగపద్మ, రమణ, స్పందన, కోటేశ్వరి, ఉమ, శారద, రాజేశ్వరీ ఉన్నారు.

# మహత్మ జ్యోతి బా పూలే జయంతి వేడుకలు

**వలిగొండ ప్రభాతవార్త:**

సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు సమాన హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకను ప్రభుత్వ కార్యాలయాలలో, గ్రామ సచివాలయాలలో ఆయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో వెంకటరమణ, స్థానిక పంచాయతీ కార్యలయంలో సర్పంచ్ బోళ్ల లలిత ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆశయ సాధనలకు యువత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లేంకల గీతారెడ్డి, కార్యాలయ సిబ్బంది సాయిని యాదగిరి, ఎమ్మె లింగస్వామి, కూరు శ్రీను, కౌడ మహేష్, గొలుసుల నర్సింహ, దుబ్బ దానయ్య, బత్తిని శేఖర్,



పలుసం రాజు, పాలెపాక బిక్షపతి, గణేష్, పల్లెర్ల రాంచందర్, గ్రంధాలయ ఇంచార్జి పిట్టల ఆంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో

**నాగార్జునసాగర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**

ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్ట పెద్దవూర మండల పరిధిలోని నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ మోడల్ హైస్కూల్‌లో మంగళవారం నాడు బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని సిడిపిఓ గందం పదా మ్రవతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనివ్వాలని, ఎదగ నివ్వాలని, చదివించాలని అన్నారు. బాల్య వివాహాలు, బాల్య కార్మికత, పౌష్టికాహార లోపం, రక్తహీనత, లింగవివక్షత, అత్యాచారాలు లాంటి అభివృద్ధికి నిరోధ కాలుగా ఉన్నటు వంటి వాటిని అధిగమించి ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకోవడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు. టోల్ ఫ్రీనెంబర్ 1098 ప్రచారంలో ఉంచి పిల్లలకు రక్షణ కల్పించాల్సిన



అవసరం ఎంతో ఉందన్నారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ గౌస్యబేగం, ఉపాధ్యాయులు రవికుమార్, రవీంద్రకుమార్, శంకరయ్య, నాగ పద్మ, రమణ, స్పందన, కోటేశ్వరీ, ఉమా శారద, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో బుద్దవనం అభివృద్ధికి కృషి : కంబోడియా బౌద్ద బిక్షువు హర్షవర్దన్

**నాగార్జునసాగర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ స్థాయిలో బుద్దవనం అభివృద్ధిలో తాను భాగమవుతానని కంబోడియా బౌద్ద బిక్షువు సంబుద్ద గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు క్రెటియా పగోడా బౌద్ద విహారానికి చెందిన హర్షవర్ధన్ అన్నారు. మంగళవారం నాడు బుద్దవనాన్ని ఆయన సందర్శించారు. బుద్దవనాన్ని సందర్శించిన సందర్భముగా బుద్దవనం సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుద్దవనంలోని బుద్దుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్దవనంలోని బుద్దచరితవనం, ధ్యానవనం, జాతకవనం, స్థూపవనం సందర్శించిన తరువాత మహాస్తూపం వీక్షించారు. మహాస్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. త్వరలో హైద్రాబాద్‌లో సంబుద్ద గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బౌద్ద సమే శ్ళనాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బుద్దవనంలో అంతర్జాతీయంగా బౌద్ద ప్రతినిధులను సందర్శింపచేసి అంతర్జాతీయ స్థాయిలో విశ్వ విద్యాలయాలు, ఆరామాలు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.



భవిష్యత్తు లో బుద్దవనం అంతర్జాతీయ స్థాయిలో బౌద్ద వారసత్వ సంపదకు నిలయముగా నిలిచిపోతుందని అన్నారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ ప్రధాన డ్యాంని సందర్శించారు. వీరితో పాటు సుప్రీంకోర్టు న్యాయవాది రాష్ట్ర పాల్, ప్రోడక్ట్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ మహేష్ బుద్దవనం సిబ్బంది విష్ణు తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూలే జయంతి

**మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

మహాత్మాజ్యోతిరావుపూలే అశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం 197వ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయాలతో పాటు వివిధ పార్టీలు ప్రజా సంఘాలు పూలేకి నివాళులర్పించి సంఘ సంస్కరణకు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రెస్ అభివృద్ధి చైర్మన్ తిపన్నన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నల్లగొండ రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, ఎంపిపిలు నూకల సరళహన్మంతరెడ్డి, సేవ్యానాయక్, మోసిన్‌అలీ, సైదులుయాదవ్ శ్రీనివాస్‌గౌడ్ బాసాని గిరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావుపూలే జయంతిని ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి



అధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు బార్గవ్, రాష్ట్ర అగ్రోస్‌చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు హాజరైన జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, ఎంపిఓ వీరారెడ్డి, ఎఇ అదినారాయణ, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఉపాధి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక అరోగ్య కేంద్రం పరిశీలన

**త్రిపురారం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

మండలంలోని జిల్లా వైద్య అరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ కొండల్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహార కిట్లను నిలువ చేసేందుకు అవసరమైన వసతులను పరిశీలించారు. గరిభణీ స్త్రీలకు ప్రతినెల అందించే పౌష్టికాహారం గాలి వెలుతురు లేని, సురక్షితమైన ప్రదేశంలో భద్రపరిచేందుకు అవసరమైన స్థలం ప్రాథమిక అరోగ్య కేంద్రంలో ఉన్నదా అనే విషయాన్ని మండల వైద్యాధికారి అర్.శంకర్‌ను అడిగి



తెలుసుకున్నారు. అయన వెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కేసా రవి, డాక్టర్ జయ, శ్రీనివాస్‌స్వామిలున్నారు.

# మృతుడి కుటుంబానికి కర్నె జ్యోతి వీరేశం ఆర్థిక సహాయం

**మోత్కూరు, ప్రభాతవార్త :**



దాచారం గ్రామంలో సోమవారం మృతిచెందిన బాల్య అవిలయ్య కుటుంబంను కర్నె జ్యోతి వీరేశం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగపడ్ల ధనమ్మ మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ కప్పల లింగయ్య, వార్డు సభ్యులు దొంతరాబోయిన మురళి, అంతటి సంతు, సుధాకర్, మాజీ సర్పంచ్ జినుకల మల్లయ్య, అన్నారం అంజయ్య, మేడబోయిన యాదగిరి, తాటిపాముల మహేందర్, భీమానబోయిన శ్రీను, సూరారం నవీన్, అశోక్, నవీన్, మల్లయ్య, యాదయ్య, అశోక్, ఇస్తారి, సైదులు, నాగరాజు, రఘు, అరుణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# భిక్షమయ్యగౌడ్‌కు మంత్రి పరామర్శ

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్‌ను రాష్ట్ర మంత్రి జీ.జగదీశ్వర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. భిక్షమయ్యగౌడ్ తల్లి బూడిద సత్తెమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ సందర్భంగా మంత్రి బూడిద భిక్షమయ్యగౌడ్ కుటుంబసభ్యులను పరామర్శించి సత్తమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన వెంట నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, స్థానిక నాయకులు మందడి రామకృష్ణారెడ్డి, బీసు చంద్రగౌడ్, లగ్గాని రమేష్, బూడిద రాములు, కోళ సత్తయ్య, కాంబోజు బానుప్రకాష్, పంజాల వెంకటేష్‌గౌడ్, కోరె భిక్షపతి, దొండా పురుషోత్తంరెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

# సీపీఐ పోస్టర్ విడుదల



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా బీజేపీ కో హటావో .. దేశ్‌కి బచావో వాల్ పోస్టర్‌లను మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి జెల్లి రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కా దయాకర్‌రెడ్డి, మారుపాక వెంకటేష్, సుల్తాన్ పురుషోత్తం, బీసు శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన 10వ తరగతి పరీక్షలు

**వలిగొండ ప్రభాతవార్త:**



10వ తరగతి వార్షిక పరీక్షలు ఈనెల 3న ప్రారంభం అయ్యి 11వ తేదీ వరకు మంగళవారం ముగిసాయి. ఇప్పటి వరకు ఎలాంటి సంఘటనలు చోట చేసుకోకుండా 6 పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. పరీక్షలు ముగియడంతో హాస్టలల్లో ఉండే విద్యార్థులు, నిత్యం బడిలో కలిసి మెలిసి ఉండే విద్యార్థులు విడిపోయి ఎవరిదారి వారు ఎంచుకునే సమయం రావడంతో ఒకరిని ఒకరు అలింగనం చేసుకుని టాటా.. బాయ్.. బాయ్.. అంటూ ఫోన్ నెంబర్లు తీసుకొని ఎవరి ఇంటికి వారు భయలు దేరారు. కొందరు విద్యార్థులు ఇంతకాలం కలిసి మెలిసి ఉన్న స్నేహితులను వదిలి వెల్లడంతో కంట తడి కూడా పెట్టుకున్నారు.

## అడ్డగూడూరులో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

అడ్డగూడూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడు బహుజన సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. ఏప్రిల్ మాసం అంతా మహనీయుల జన్మదిన మాసం కావడం పూల్ నెల కాదని, పవర్ ఫుల్ నెల



అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపిఓ ప్రేమలత, ఉపాధి హామీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మహాత్మ జ్యోతిబా పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. మనువాద గులాంగిరి పై పోరాడిన మహాత్ముడు జ్యోతిబా పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, గిద్దె కరుణాకర్, మోహన్ బాబు, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపీఓ



వెకంటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శైలజ, నాయకులు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మోర్చా ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:

జ్యోతిరావు పూలే 197వ జయంతి మంగళవారం రాజాపేట బీజేపీ మోర్చా జిల్లా కార్యదర్శి చెలం చెనమలపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమలో అఖిలపక్ష పార్టీ నాయకులు, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. అట్టడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అలనాడే కృషి చేసినటువంటి, మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ జ్యోతి రావు పూలే అని, మహిళల ఉన్నతకై చదువు లేనిదే సమాజంలో ఏది సాధించలేమని అందరూ చదువుకోవాలని సంకల్పంతోని ఉద్యమాన్ని చేపట్టినటువంటి వ్యక్తి అని వక్తలు అందరూ కొనియాడారు. బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ.. చట్టసభలో సమానంగా రిజర్వేషన్ కల్పించాలని, ఏ పార్టీలో ఉన్నా బీసీల వానిని వినిపించాలని కోరారు. ఇప్పటికే రాజకీయ క్షేత్రంలో గానీ అన్ని రంగాల్లో బీసీలు ముందంజలో ఉండాలని ప్రభుత్వం బీసీలకు చిన్న చూపు చూడొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలి మహేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎర్రగోకుల జస్వంత్, సింగల్



విండో చైర్మన్ కాకల ఉపేందర్, బీసీ సంఘం నాయకులు, ప్రముఖ జర్నలిస్ట్ చిర్ర మైపాల్, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దోళ్ల ప్రభాకర్, కోయ ఉపేందర్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్రెడ్డి, గ్రామపంచాయతీ సభ్యులు చింతం వేణు, మార్క శివా, చిగుళ్ల బీరప్ప, జన సిద్ధులు, ఎక్కల దేవి, శ్రీహరి, కొన్ని విజయ్, అమర్, అంకతి, రాజేశ్వర్, సంగం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మనువాద గులాంగిరిపై పోరాడిన మహాత్ముడు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీసులో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ.. మనువాద గులాంగిరిపై పోరాడిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని అన్నారు. సామాజిక వివక్షతలకు ఎదురొడ్డి నిలిచిన ధీరుడు, అక్షరాలను ఆయుధంగా చేసుకొని సమాజంలోని అణగారిన వర్గాల జీవితాల్లో అఖండ అక్షర జ్యోతులు వెలిగించి, చైతన్యపరిచిన మహనీయుడు అని అన్నారు. జయంతి స్ఫూర్తితోనే అనే అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంగం జిల్లా ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య, మహిళా సంఘం మండల అధ్యక్షులు ఆవుల




కలమ్మ, సిఐటియు మండల నాయకులు కోట నాగరాజు, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదిముబార్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదిముబార్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే భాస్కరావు చేతుల మీదుగా 398 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పేదింటి అడపడుచులకు పెద్దన్నగా మారినట్లు పేర్కొన్నారు. మిర్యాలగూడ పట్టణ మండల పరిధిలో 255 మందికి రూ.2కోట్ల 55లక్షల 29వేల 580, దామరచర్ల మండలంలో 63 మందికి రూ.63లక్షల 82 వేల 308, అడవిదేవులపల్లి మండలంలో 19మందికి 19లక్షల 2వేల 204, మాడ్గుపల్లి-23మందికి 23లక్షల 82వేల 308, వేములపల్లి-38మందికి 38లక్షల 4వేల 408 రూపాయల చొప్పున చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్



తిరునగరు భార్గవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ అందజేత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని గోకారం గ్రామానికి చెందిన తుర్కపల్లి లింగయ్య ఇటీవల అనారోగ్యానికి గురియై ఆసుపత్రి పాలు కాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరి అయిన రూ.60 వేల చెక్‌ను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో కనికరపు రాము, కాశమల్ల శేఖర్, నారి స్వామి, దేశ పాలక శ్రీకాంత్, నారి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన కమ్మంపాటి కుమార్

అడ్డగూడూరు ప్రభాతవార్త:



వేసవికాలం సమీస్తుండడంతో బయటికి వెళ్ళిన ప్రయాణికుల, ప్రజల దాహం తీర్చుటకు చౌళ్లరామారం గ్రామ యువకుడు, సామాజిక ఉద్యమకారుడు కమ్మంపాటి కుమార్ బస్టాండ్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వసతిని ప్రజలందరూ బాధ్యతగా సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం ఉపాధ్యక్షులు కమ్మంపాటి లక్ష్మయ్య గౌడ్, కమ్మంపాటి రాజాలు గౌడ్, వైయాస్సార్టీపీ మండల అధ్యక్షులు మందుల రాము, ననునోతు లింగన్న యాదవ్, కమ్మంపాటి అంజి గౌడ్, కమ్మంపాటి ఎల్లయ్య గౌడ్, చీకటి సోమేష్ గౌడ్, దొంతోజు నర్సింహ చారి, గూడెల్లి ఎల్లయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఊరు రా బలగం సినిమా.!

అడ్డగూడూరు ప్రభాతవార్త:



ప్రజా ధారణలో ముందుకు దూసుకెళ్తున్న బలగం సినిమాను ఊరురా ప్రదర్శన చేస్తున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, ప్రేమానురాగాల ప్రతీక బలగం సినిమా సారాంశం. కనుమరుగువుతున్న జానపద కళలు, దూరమవుతున్న బంధుత్వం, కుటుంబ నేపథ్య సినిమాను మరో మారు తెరపైకి తేవడంతో ప్రజల సినిమాగా మారిందని, ఇది మా సినిమా అని ఆదరిస్తున్నారు. సోమవారం అడ్డగూడూరు మండలంలోని కోటమర్తి గ్రామంలో మన ఫౌండేషన్ చైర్మన్ నిమ్మల మహేష్ సహకారంతో ఊరంతా కలిసి చూసేలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బలగం సినిమాను ప్రదర్శన చేయించారు. ప్రజలు ఆసక్తిగా చూస్తూ తిలకించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎస్సీ పరీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలో ఎస్ఎస్సీ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. మంగళవారం చివరి పరీక్ష సాంఘిక శాస్త్రం అనంతరం రాజాపేట మండలంలోని రఘునాథపురం రాజాపేట బాలుర గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రాల నుండి విద్యార్థులు సంతోషంగా ఆనందం వ్యక్తం చేస్తూ బయటకు వచ్చారు. మూడు పరీక్షా కేంద్రాలలో 435 మంది విద్యార్థులకు గాను 434 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ జంగిటి కృష్ణ తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ

చిట్యాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



పట్టణ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కోతి కృష్ణారెడ్డి సతీమణి కోతి లక్ష్మి గుండెపోటుతో మరణించారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళ వారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యు లను పరామర్శించారు. మాజీ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాటం వెంక టేశం, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అద్దెల లింగారెడ్డి, బట్టు ఐలేష్, మహిపాల్‌రెడ్డి, నీలకంఠ నరేష్, శిరబోని యాదయ్య, కొండకింది వెంకటరెడ్డి, చల్ల రాజు, కొసనం అశోక్, చల్ల మచ్చగిరి, ఉయ్యాల రమేష్, అమరోజు సుదర్శన్ ఉన్నారు.

## మహానీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే

చిట్యాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



జ్యోతిరావు పూలే మహనీయుడని బిఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి అన్నారు. జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మంగళ వారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంలో జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిరావ్ పూలే జీవితం దేశ ప్రజలకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేడి రాజు, శివనేనిగూడెం బూత్ అధ్యక్షులు రుద్రవరం కుమార్, మున్సిపాలిటీ నాయకులు గ్యార శేఖర్, ఏర్పుల నితిన్, ఎల్లమ్మ, అనిత, మారమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీ సేవ లోగో ఆవిష్కరణ

చిట్యాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త




నిరుద్యోగ విద్యార్థుల కోసం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత వైఎస్ షర్మిళ ఏర్పాటు చేసిన టీ సేవ తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ ఫర్ వేకెన్సీ, ఎంప్లాయిమెంట్ లోగోను పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పోకల అశోక్ మంగళవారం చిట్యాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ బిడ్డలకు ఉద్యోగ అవకాశాల కోసం పోరాట మన నైతిక భాద్యత అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగం కోసం, విద్యార్థుల ఫీజు రీఎంబర్స్ మెంట్ కోసం తదితర అంశాలపై పోరాటం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు పల్లె రాజేందర్ గౌడ్, కట్టంగూరు మండల అధ్యక్షుడు సురేష్‌కుమార్, రామన్నపేట మండల అధ్యక్షుడు మేడబోయిన వెంకటేశ్వర యాదవ్, లక్ష్మీ, సాగర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు

హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో మంగళవారందేవాలయ హుండీ లెక్కింపు నిర్వహించారు. సంవత్సర కాలంలో రూ.1 లక్ష 21 వేయి 207లు వచ్చాయని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుండు సైదులు, మిర్యాలగూడ డివిజన్ పరిశీలకులు ఈ.రమేష్, కార్య నిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణరావు, ధర్మకర్తలు సురభి కుశేల్, షేక్ అలీపాషా, ఆవుల వెంకట్, ఆలయ సిబ్బం ది గుమి మ్రత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, కోటేశ్వరరావు, వేణు, గోపాలకృష్ణ, వెంకటి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పూలే జయంతి వేడుకలు

చిట్యాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిరావ్‌పూలే జయంతిని మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కనకదుర్గ దేవాలయ సెంటర్ గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**దళిత బహుజనుల నాయకుల ఆధ్వర్యంలో:**

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత బహుజన నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నోముల పురుషోత్తం, పాల కృష్ణ, జిట్టా చిన్నస్వామి, జిట్టా శేఖర్, భీంపాక అజయ్, వంశీ, పాల శంకర్, పాల లక్ష్మయ్య, రుద్రవరం మల్లేష్, గంగారం శ్రీనులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో:**



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో బిజెపి ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పూలే జయంతిన ఘనంగా నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గంజి గోవర్ధన్, మాస శ్రీనివాస్, కన్నెబోయిన మహాలింగం, జిట్టా కృష్ణ, కోళ్ల స్వామి, చికిలంమెట్ల అశోక్, ఇమ్మడి విజయ్, అభినవ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

**కేవీపీఎస్, సీపీఎం ఆధ్వర్యంలో:**

కేవీపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిరావ్‌పూలే జయంతి ఉత్సవంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిట్టా నగేష్, సీపీఎం మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, వివిధ ప్రజా సంఘాల నాయకులు రుద్రారపు పెద్దులు, లడే రాములు, ఈసం రాజు, గుడిసె లక్ష్మీనారాయణ, మహేష్, రమేష్, శ్రీను, పురుషోత్తం, గణేష్, నర్సింహ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిట్యాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్నది రైతు సంఘం అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ అన్నారు. అఖిల భారత్ కిసాన్ సభ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చిట్యాలలో మంగళవారం రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని రైతులు పోరాడిన ఫలితంగా ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, అక్కనపల్లి నాగయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, కడగంచి నర్సింహ, సురేష్, రమేష్, శ్రవణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా - ఎమ్మెల్యే భాస్కర్‌రావు

అడవిదేవులపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త

పేదింటి ఆడబిడ్డల కుటుంబాలలో పెళ్లిళ్ల భారం కావద్దని సిఎం కెసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టడంతో పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు అన్నారు. మండలపరిధిలోని అడవిదేవులపల్లిలో ఇద్దరు, బాలెంపల్లిలో 5గురు, ఉలాయపాలెంలో ఇద్దరు, ముదిమాణిక్యంలో ఒక్కరు, జిలకరకుంటతండా, హామూతండాలో ముగ్గురు, గోన్యాతండా ఇద్దరు, బాలాజీతండాలో ఇద్దరు, బంగారుకుంటతండాలో ఇద్దరు మొత్తం 19 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా మంజూరైన రూ.19లక్షల 2వేల 204ల విలువ గల చెక్కులను మిర్యాలగూడ పట్టణంలోని ఎఆర్‌సిగార్డెన్స్‌లో ఎంపిపి బాలాజీనాయక్‌తో కలిసి ఆయా గ్రామ సర్పంచ్‌లకు మంగళవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శకంగా మారారన్నారు. పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, దీనిలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేద



ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. సిఎం కెసిఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామగా, అన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు పెళ్లిళ్ల భారం తగ్గిస్తూ ఆడబిడ్డల వివాహానికి ఆర్థికంగా ఆదుకొని నిలుస్తున్నారని అన్నారు. ఈ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా పేద కుటుంబాలలో వెలుగులు నింపిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి కుర్ర సేవ్య, మండలసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొత్త మరెడ్డి, జిలకర కుంటతండాసర్పంచ్ కుర్ర పకీరా, ముల్కచర్ల సర్పంచ్ పెరుమాళ్ల శ్రీనివాస్, ఆయా గ్రామ సర్పంచ్‌లు, బిఆర్ఎస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశం

హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మండలంలో రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో సందర్భంగా మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లా డుతూ గొర్రెలు తీసుకున్న యజమానులు సక్రమంగా చూసుకుంటూ కుటుంబం ఆర్థికంగా బలపడటానికి ఒక మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార క్రమంలో ఎంపిడివో శాంతకుమారి, ఎంఆర్‌వో వజ్రాల జయశ్రీ, ఎంపివో లావణ్య, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, గ్రామపంచాయితీ సర పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, యాదవలబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల్లో విజయ దుందుభి

హుజూర్‌నగర్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త



జాతీయస్థాయిలో నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ వో రెండవ దశ పరీక్షలలో విజయదుందుభి మోగించారని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు తెలిపారు. పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో జాతీయ ఒలంపియాడ్ పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులకు పలు బహుమతులను, ధృవపత్రాలను, మెడల్స్‌ను మంగళవారం అందజేశారు. ఫిబ్రవరి 21న జరిగిన ఈ పోటీ పరీక్షలలో 162మంది విద్యార్థులు హాజరు కాగా 98 మంది వివిధ బహుమతులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి, సౌజన్య, నాగమల్లేశ్వరి, ఏవో వెంకటరెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్జాలబావిలో ఏర్పాటు చేసిన పీఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి 2022-23 సంవత్సరంలో మొట్టమొదటగా ఆర్జాలబావి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమం ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతులకు సాగునీరు. ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం అందజేయడంతో అధిక ధాన్యం ఉత్పత్తితో దేశంలోనే రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. రైతులకు 24 గంటల కరెంట్, రైతుబంధు పథకం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. పంట సాగుకు రైతులను ఆదుకోవడంతో పాటు పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలననుసరించి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో యాసంగిలో 278 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు



తెలిపారు. ఇంకా అవసరాన్ని బట్టి కేంద్రాల సంఖ్యను పెంచడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని చందనపల్లి, చిన్న సూరారంలో ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో కాళిందిని, జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డి, ఆర్‌డివో జయచంద్రారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగరత్నంరాజు, ప్రజాప్రతినిధులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పకడ్బందీగా పది పరీక్షలు

## సాంఘిక శాస్త్ర పరీక్షకు 57 మంది గైర్హాజరు

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 107 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పటిష్ట బందోబస్తు మధ్యన నిర్వహించారు. దీంతో ఉదయం 8 గంటల నుండే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఐదు నిమిషాల నిబంధన అమలులో ఉండడంతో విద్యార్థులు ఉరుకుల పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. మంగళవారం జరిగిన సాంఘిక శాస్త్రం పరీక్షకు 19195 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 19138 మంది విద్యార్థులు హాజరయ్యారు. 19186 మ ంది రెగ్యులర్ విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 19132 మంది విద్యార్థులు హాజరయ్యారు. సప్లిమెంటరీకి 9 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ఆరుగు హాజరయ్యారు. మొత్తం 57 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. రెగ్యులర్‌లో 54 మంది విద్యార్థులు సప్లిమెంటరీలో 3 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. సిట్టింగ్ సా ్వడ్, ఫ్లయింగ్ సా ్వడ్ బృందాలతో పాటు చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు పరీక్షను పర్యవేక్షించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి తెలిపారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్‌లు ఖుష్బూగుప్తా, భాస్కర్‌రావులు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో ఎక్కడా ఎటువంటి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఈవో తెలిపారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**ఈద్గా అభివృద్ధికి రూ.10లక్షలు మంజూరు చేస్తా**

**సర్వమతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యత**

**ప్రభుత్వం తరుపున ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసంది దేశంలో తెలంగాణలోనే**

**పేద ముస్లింలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం**

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో ఇఫ్తార్ విందులో ఎంఎల్ఎ రవీంద్రకుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈద్గా అభివృద్ధికి రూ.10లక్షలు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సర్వమతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. గత పాలకులు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు మాత్రమే చూస్తే..ముస్లింల సమాజానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు. వారి ఉన్నతికి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని ఆయన అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు బాగుంటేనే అది మంచి సమాజం అవుతుందని నమ్మిన నేత కెసిఆర్ అన్నారు. ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసింది కేవలం తెలంగాణలోనే అని దేశంలో ఎక్కడా లేదన్నారు. పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు దుస్తులు పంపిణీ చేయడం సంతోషించతగ్గ విషయమని మైనార్టీలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథఖాలను అందిస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమ కోసం పలు పథకాలను అమలుపరుస్తుంది. లౌకికవాదాన్ని కాపాడటంలో ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, జడ్పిటిసి సలహా దారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక , బిఆర్ఎస్ నాయకులు నేనావత్ రాంబాబు నాయక్, ఉపసర్పంచ్ గంధం సురేష్, పట్టణ అధ్యక్షుడు ఎలిమినేటి సాయి, వస్కుల కాశయ్య, రమావత్ తులసీరామ్, వెంకటయ్య, రమావత్ లాలు, సక్రునాయక్, మైనార్టీలు, నజీర్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలి

బీబీనగర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల, వైద్య బృందంచే సిపిఆర్ ప్రక్రియపై అవగాహన సదస్సు నిర్వహించారు. మూడు రోజుల పాటు ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు, అంగన్‌వాడి టీచర్లు, ఐకెపి, విఓఎలకు నిర్వహించే సదస్సులో మంగళవారం ఎంపిపి సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎక్కువగా కార్డియాక్ అరెస్ట్ భారిన పడి కొన్ని క్షణాల వ్యవధిలోనే ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. హఠాత్ పరిణామంలో వెంటనే ప్రథమ చికిత్స సిపిఆర్ ప్రక్రియ చేసినచో వ్యక్తి ప్రణాలు కాపాడే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీవాణి, పిహెచ్‌సి వైద్యాధికారి జి.యాదగిరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బృందం డా॥కాటం రాజు, డా॥అశ్విన్‌కుమార్ తదితరులున్నారు.



# ముగిసిన 10 పరీక్షలు - ఆనందోత్సాహంలో విద్యార్థులు

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 10వ తరగతి పరీక్షలు మంగళవారం నేరేడుచర్లలో ప్రశాంతంగా ముగిసాయి. ఈనెల3 నుండి నిర్వహించిన పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నేటితో ముగిసాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీవాణి ఇంగ్లీష్‌మీడియం, ప్రగతి ఇంగ్లీష్‌మీడియం మూడు పరీక్షకేంద్రాలలో 608 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎస్ఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలుచేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షల సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేశారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థినీ విద్యార్థులు కేరింతలు కొడుతూ ఆనందోత్సాహాలమధ్య తమ సొంత గ్రామాలకు, గృహాలకు ఉత్సాహం గా తరలివెళ్లారు.

## మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్లకు ఘన సన్మానం

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త



నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నాగండ్ల శ్రీధర్‌ను సిపిఎంపార్టీ పట్టణ కమిటి నాయి బ్రాహ ్మణసంఘం ఆధ్వర్యంలో మంగళవారం వేరువేరుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌ను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో సిపిఎంపార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, కొదమగుండ్ల నగేష్, సిపిఎం నాయకులు కుంకు తిరపతయ్య, నీలారామ్మూర్తి, పాతూరి శ్రీనివాసరావు, శ్రీనివాస్, కొండపల్లి వరలక్ష్మి, పొనుగోటి శ్రీనివాసరావు, ఎడ్ల సైదులు, ఆనగంటి మీనయ్య, ఏసు, శ్రీను, నాయి బ్రాహ్మణసేవా సంఘం అధ్యక్షులు మొగరాల వాసు, ప్రధాన కార్యదర్శి కాపర్తి శ్రీను, గౌరవ అధ్యక్షులు మొగరాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పిల్లుట్ల లక్ష్మణ్, రాచమళ్ల కృష్ణ, కోశాధికారి మేడిపల్లి నాగయ్య, కార్యదర్శి మొగరాల వీరసా ్వమి, మేడిశెట్టి సతీష్, రాంప్రసాద్, వెంకన ్న, సుందరయ్య, శివ,కృష్ణకాంత్ తదితరులు పాల్గొనా ్నరు.

## జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్తః మార్కెట్ చైర్మన్

హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 11ః



మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, దేశ అభ్యున్నతి కోసంన పోరాడిన మహాత్ముడని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మార్కెట్ కార్యాయలంలో జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్, సురభి రాంబాబు, ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి సీహెచ్ శ్రీనాథ్‌రాజు, నర్సి ంహా, సూపర్‌వైజర్ ఖలీల్, సిబ్బంది కామర్లె రాములు, శివర్ల శ్రీను, ఎలిగి రామలింగం, నగేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.